


## బైక్ ఢీకొని వివాహిత మృతి

**నెల్లూరు క్రైమ్,మే 20,ప్రభాతవార్త:** బైక్ ఢీకొని వివాహిత మృతి చెందిన సంఘటన ఎస్ వి జీ ఎస్ కళాశాల సమీప జాతీయ రహదారిపై ఆదివారం అర్ధరాత్రి చోటు చేసుకుంది. నార్త్ ట్రాఫిక్ పోలీసుల సమాచారం మేరకు..నగరంలోని వెలగచెట్టు సంఘంకు చెందిన సురేష్,లక్ష్మి(21)లు దంపతులు వారికి ఇద్దరు పిల్లలు.సురేష్ పెయింట్ పనులు చేసుకొంటూ కుటుంబాన్ని పోషిస్తున్నారు.లక్ష్మి ఆదివారం తన తండ్రి సుబ్రహ్మణ్యం తో కలిసి స్కూటీపై కోవూరులోణి బంధువుల ఇంటికి వెళ్లారు.అక్కడ పనిముగించుకొని జాతీయరహదారి మీదుగా ఇంటికి బయలుదేరారు.ఎస్ వి జి ఎస్ కళాశాల సమీప జాతీయ రహదారిమీదకు వచ్చేసరికి వెనుకనుంచి బైక్ స్కూటిని ఢీకొట్టింది.ఈ ఘటనలో లక్ష్మిఅక్కడికక్కడే మృతి చెందగా ఆమె తండ్రికి తీవ్రగాయాలు అయ్యాయి.ప్రమాద ఘటనపై సమాచారం అందుకున్న నార్త్ ట్రాఫిక్ పోలీసులు సంఘటన స్తలానికి చేరుకొని క్షత గాత్రున్ని చికిత్సనిమ్మితం నగరంలోని ఓ ప్రైవేటు హాస్పిటల్ కి తరలించారు.మృతుదేహాన్ని శవపరిక్ష అనంతరం కుటుంబీకులకు అందజేశారు.

## 22న విక్రమ సింహపురి విశ్వవిద్యాలయంలో స్నాతకోత్సవం



**వెంకటాచలం మే 20 ప్రభాతవార్త** విక్రమ సింహపురి విశ్వవిద్యాలయం 8,9, స్నాతకోత్సవాలను ఈనెల 22న నిర్వహిస్తున్నట్లు యూనివర్శిటి వైస్ చాన్సలర్ ఆచార్య జి,ఎం సుందరవల్లి తెలిపారు.విక్రమ సింహపురి విశ్వవిద్యాలయంలోని పరిపాలన భవనంలో సోమవారం రిజిస్ట్రార్ పి,రామచంద్రారెడ్డితో కలిసి విలేకర్ల సమావేశములో మాట్లడారు.గత ఏడాది యూనివర్శిటిలో శిబ్బంది మెత్తం న్యాక్‌లో గ్రేడ్ సాదించడంలో నిమగ్నమైనందున స్నాతకోత్సవం నిర్వహించలేదని,న్యాక్ ఏ,గ్రేడ్ రావడం శుభపరినామన్నారు.ఇపుడు ప్రతిష్టాత్మకంగా 8,9, స్నాతకోత్సవాలు జరుపుతున్నామన్నారు.రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్,అధ్యక్షతన స్నాతకోత్సవం జరుగుతుందన్నారు.ఈకార్యక్రమానికి ముఖ్య అతిదిగా ప్రముఖ శాస్త్రవేత,ఏరోనాటికల్ సోసైటి ఆఫ్ ఇండియా ప్రెడిడెంట్ గుండ్రా సతీష్‌రెడ్డి హాజరు కానున్నారు.హైదరాబాద్ అపోలో హస్పటిల్‌లో వైద్య సేవలు అందించే ప్రముఖ ఈఎన్,టి వైద్యలు డాక్టర్ ఈసీ,వినయ్‌కుమార్‌కు గౌరవ డాక్టరేట్‌ను గవర్నర్ చేతులు మీదగా అందజేయనట్లు తెలిపారు. స్నాతకోత్సవ వేదిక వద్ద ప్రత్యక్షంగా 275 మంది,డిగ్రీలు అందుకోనున్నారని,పరోక్షంగా పోస్టు ద్వారా 3361 మంది డిగ్రీలు అందుకో నున్నారని,మెత్తం 8,9, స్నాతకోత్సవానికి సంబదించిన 3636 మంది విద్యార్థులు తమ ఓరిజినల్ డిగ్రీ పట్టాలను అందజేయనట్లు వెల్లడించారు.19 మందికి పి,హెచ్,డి 236 మందికి పిజీ,డిగ్రీ,20 మందికి గోల్డ్ మెడల్ అందజేయనట్లు వీసి తెలిపారు.

**విఎస్‌యూ నూతన కోర్సులు ఏర్పాటు వీసి వెల్లడి** విక్రమ సింహపురి విశ్వవిద్యాలయంలో వచ్చే విద్యా సంవత్సరము నుంచి నూతన కోర్సులకు ఏర్పాటు చేయనట్లు వీసి తెలిపారు.ఆర్ట్సులో పలు రకాలనూతన కోర్సులను ప్రవేశపెట్టినట్లు అమె తెలిపారు.ఇంజనీరింగ్,బీపార్మసీ,లాజీస్టిక్,మైదలైన కోర్సులను ఏర్పాటు చేయనట్లు వీసి సుందరవల్లి తెలిపారు.యూనివర్శిటిలో మౌళిక వసతులు కల్పనకు అదిక ప్రాదాన్యాత ఇవ్వనట్లు తెలిపారు.వీఎస్‌యూ అబివృద్దికి కార్పోరేట్ సంస్దలు తమ వంతు సహకారం అందిస్తున్నారని వీసి తెలిపారు.ఈకార్యక్రములో ప్రిన్సిపాల్ విజయ,కావలి ప్రిన్సిపాల్ వీరారెడ్డి,పరీక్షలనియంత్రణదికారి మదుమతి తదితరులు పాల్గొన్నారు.

## గవర్నర్ పర్యటన ఏర్పాట్లును పరిశీలించిన కలెక్టర్,ఎస్పీ



**వెంకటాచలం మే 20 ప్రభాతవార్త** ఈనెల 22న రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ జిల్లా పర్యనలో బాగంగా మండల పరిదిలోని కాకుటూరు వద్ద ఉన్న విక్రమ సింహపురి విశ్వవిద్యాలయంలో 8,9, స్నాతకోత్సవం కార్యక్రములో పాల్గొనేందుకు రావడంతో సోమవారం విక్రమ సింహపురి విశ్వవిద్యాలయాన్ని జిల్లా కలెక్టర్ హరినారాయణన్,ఎస్పీ ఆరిఫ్ హాఫీజ్,పరిశీలించారు,సభ వేదిక ప్రాగణం,ప్రాంతాలను కలెక్టర్ పరిశీలి చారు.గవర్నర్ పర్యటనకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ఏర్పాట్లు పూర్తి చేయాలని కలెక్టర్ అదికారులను అదేశించారు.గట్టి బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు ఎస్పీ తెలిపారు.రిజీస్టార్ రామచంద్రారెడ్డి పర్యటన ఏర్పాట్లును కలెక్టర్,ఎస్పీలకు వివరించారు.

## శ్రీ పార్వతీ నాగమల్లీవ్వర స్వామి ఆలయభూములు వేలంపాటలు

**కలిగిరి, మే20, ప్రభాతవార్త;** కలిగిరి మండలం వెలగపాటు శ్రీ పార్వతీ సమేత నాగమల్లీవ్వరస్వామి ఆలయ భూముల వేలంపాటలు ఈనెల23 ఉదయం 10గంటలకు నిర్వహిస్తున్నట్లు ఆలయ వ్యవస్తాపక ధర్మకర్త యన్.వి. రామక్రిష్ణ తెలిపారు. వెలగపాడు ప్రాథమిక పాఠశాల ఆవరణంలో ఆలయ భూములు2024,25ఒకసంవత్సరంనకు పాటలలో పాల్గొనవలసి ఉంటుందన్నారు. ఉదయం10గంటలకు జరుగు వేలంపాటలో పాల్గొన ధలచినరైతులు రు. 2000లు కట్టి పాటలో పాల్గొనాలని రామక్రిష్ణ తెలిపారు.

## కౌంటింగ్ నిర్వహణకు ప్రణాళికబద్ధంగా చర్యలు
## రిటర్నింగ్ అధికారి



నెల్లూరు కార్పొరేషన్,మే 20,ప్రభాతవార్త: సార్వత్రిక ఎన్నికల కౌంటింగ్ నిర్వహణ ప్రక్రియను ప్రణాళి కబద్ధంగా నిర్వహించేలా పర్యవేక్షించనున్నామని 117-సిటీ నియోజకవర్గం రిటర్నింగ్ అధికారి వికాస్ మర్మత్ తెలిపారు.జిల్లా కలెక్టర్,జిల్లా ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు రూపొందించిన జిల్లా కమిటీ సమావేశాన్ని కార్పొరేషన్ కమాండ్ కంట్రోల్ సెంటర్ విభాగంలో సమీక్షా సమావేశాన్ని సోమవారం నిర్వహించారు.జాయింట్ కలెక్టర్ సేతు మాధవన్,కందుకూరు సబ్ కలెక్టర్ విద్యాధరిలతో కలిసి జిల్లా కౌంటింగ్ కమిటీ అధ్యక్షులుగా ఆర్.ఓ పాల్గొన్నారు.జూన్ నెల 4వ తేదీన జరిగే కౌంటింగ్ ప్రక్రియను ఎన్నికల సిబ్బంది అందరూ అన్ని విభాగాలను సమన్వయం చేసుకుంటూ పూర్తి చేయాలని సూచించారు.కౌంటింగ్ హాళ్లలో చైర్లు,టేబుళ్ల ఏర్పాటు,ఇంటర్నెట్,కేబుల్స్,లాప్‌ట్యా ప్స్,ప్రింటర్లు,స్కా నర్లు,సిసి కెమరాలు వంటి సాంకేతిక పరికరాలు,విద్యుత్ సౌకర్యం,ఫ్యాన్లు,లైట్లు తదితర మౌలిక సౌకర్యాలను కల్పించాలని సూచించారు.ప్రాంగణంలో త్రాగునీటి వసతి,పారిశుధ్య నిర్వాహణ,బారికేడ్ల ఏర్పాటు,పార్కింగ్ సదుపాయం తదితర అంశాలపై ప్రత్యేక ద1ష్టి సాదించాలని ఆర్.ఓ ఆదేశించారు.సిబ్బంది అందరికీ అవసరమైన స్నాక్స్,భోజన వసతి కల్పించాలని తెలిపారు.కౌంటింగ్ హిళ్లలో నిబంధనల సూచికలు,కౌంటింగ్ వివరాలు ప్రదర్శించేందుకు భారీ స్క్రిన్లను ఏర్పాటు చేయాలని సూచించారు.కౌంటింగ్ ప్రక్రియ మొత్తాన్ని వీడియో రికార్డింగ్ చేయాలని,కేంద్రంలోకి మొబైల్ ఫోన్ల కోసం డిపాజిట్ కౌంటర్లు ఏర్పాటు చేయాలని తెలిపారు.ఎన్నికల సిబ్బంది అందరూ సమిష్టిగా కృషి చేసి కౌంటింగ్ ప్రక్రియను విజయవంతంగా పూర్తి చేద్దామని ఆర్.ఓ ఆకాంక్షించారు.అడిషనల్ ఎస్పీ శ్రీనివాసరావు,అదనపు కమిషనర్ శర్మ ద,శ్రీనివాసులు,సిటీ రూరల్ తహాశీల్దారు సిటీ ప్లానర్,ఇంజినీరింగ్ ఎస్.ఈ,టి.పి.ఆర్.ఓ ప్రసాద్,సిబ్బంది పాల్గొన్నారు.

## స్ట్రాంగ్ రూములను పరిశీలించిన కలెక్టర్, ఎస్పి



**నెల్లూరు అర్బన్, మే 20, ప్రభాతవార్త** ఈవీఎంలను భద్రపరిచిన స్ట్రాంగ్ రూములను కలెక్టర్ ఎం. హరి నారాయణన్, ఎస్పి ఆరిఫ్ హాఫీజ్ పరిశీలించారు. భారత ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు కౌంటింగ్ పూర్తయ్యేవరకు ప్రతి రోజు ఈవీఎం స్ట్రాంగ్ రూములను తనిఖీ చేయాల్సి ఉంది. ఈ మేరకు రోజువారీ తనిఖీల్లో భాగంగా సోమవారం కూడా కనుపర్తిపాడులోని ప్రియదర్శిని కళాశాలలో ఈవీఎంలను భద్రపరిచిన స్ట్రాంగ్ రూములను కలెక్టర్, ఎస్పి పరిశీలించారు. అలాగే స్ట్రాంగ్ రూములను సిసి టీవీల ద్వారా మానిటరింగ్ చేస్తున్న కంట్రోల్ రూమ్‌ను కూడా పరిశీలించారు. రాజకీయ పార్టీల ప్రతినిధులు కూడా స్ట్రాంగ్ రూములను పరిశీలించేందుకు కళాశాల ప్రాంగణంలో సిసిటివిలను కూడా ఏర్పాటు చేశారు.


# తాగునీటికి ఇబ్బందులు లేకుండా చర్యలు చేపట్టాలి




**మున్సిపాలిటీలు, గ్రామ పంచాయితీల్లో తాగునీటి సమస్యలు వెంటనే పరిష్కరించాలి**
**నీటి పరీక్షలు నిర్వహించి నాణ్యమైన నీటిని అందించాలి**
**ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ హరి నారాయణన్**

**నెల్లూరు అర్బన్, మే 20, ప్రభాతవార్త** వేసవి తీవ్రత దృష్ట్యా జిల్లాలో తాగునీటికి ఇబ్బందులు లేకుండా ప్రత్యేక కార్యాచరణతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ హరినారాయణన్ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టర్ వారి క్యాంపు కార్యాలయంలో వేసవిలో పట్టణాలు, గ్రామీణ ప్రాంతాల్లో తాగునీటికి ఇబ్బందులు లేకుండా చేపటాల్సిన చర్యలపై వివిధ విభాగాల ఇంజనీరింగ్ అధికారులతో కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని అన్ని మున్సిపాలిటీలు, గ్రామ పంచాయి తీలలో వేసవి కాలం దృష్ట్యా తాగునీటికి ఇబ్బందులు లేకుండా అప్రమత్తంగా ఉంటూ అవసరమైన అన్ని చర్యలు చేపట్టాలన్నారు. నెల్లూరు, కందుకూరు, కావలి, ఆత్మకూరు మున్సిపాలిటీల్లో తాగునీటికి ఇబ్బందులు లేకుండా సమ్మర్ స్టోరేజ్ ట్యాంకులలో ఎప్పటికప్పుడు నీటి నిల్వలను పరిశీలిస్తూ, ప్రజలకు ఇబ్బందులు లేకుండా నీటిని నిల్వ చేసుకోవాలని మున్సిపల్ కమిషనర్లు, ఇంజనీర్లకు సూచించారు. నీటి నాణ్యతను కూడా పరీక్షించి, పరిశుభ్రమైన నీటిని సరఫరా చేయాలన్నారు. తాగు నీటి సమస్యలపై వచ్చే ఫిర్యాదులను పరిష్కరించిన వెంటనే సమస్య తెలిపిన వారికి ఫోన్ చేసి సమస్య పరిష్కారం పై వారి అభిప్రాయం తీసుకోవాలని ఇంజనీరింగ్ అధికారులకు సూచించారు. అలాగే సమస్య పరిష్కారం అయిన వెంటనే గ్రామ పంచాయితీ కార్యదర్శి, సర్పంచ్, ఇంజనీరింగ్ అసిస్టెంట్ ఫిర్యాదుదారులతో ఒక ఫోటో తీసుకొని, ఉమ్మడి నివేదికను అందించాలని ఆదేశించారు. అవసరమైన చోట ట్యాంకర్లతో తాగు నీటిని సరఫరా చేయాలన్నారు. ఈ ట్యాంకర్లను కూడా శుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ఈ ట్యాంకర్లను కూడా శుభ్రంగా ఉంచుకోవాలన్నారు. గ్రామాల్లో పనిచేయని బోర్లను గుర్తించి మరమ్మత్తులు చేయించాలని ఆదేశించారు. సోమశీల,కండలేరు,జలాశయాల్లో ఉన్న నీటి నిల్వల్లో జిల్లా ప్రజలకు తాగునీటి అవసరాలకు సరిపడ నీటి నిల్వలు ఉంచుకోవాలని, అందుకనుగుణంగా ప్రత్యేక కార్యాచరణ రూపొందించుకోవాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. సోమశీల, కండలేరు జలాశయాల్లో ఉన్న నీటి నిల్వల్లో జిల్లా ప్రజలకు తాగునీటి అవసరాలకు సరిపడ నీటి నిల్వలు ఉంచుకోవాలని, అందుకనుగుణంగా ప్రత్యేక కార్యాచరణ రూపొందించుకోవాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. వేసవి తీవ్రత దృష్ట్యా పబ్లిక్ హెల్త్, ఆర్డబ్ల్యూఎస్, ఇరిగేషన్, పంచాయితీ శాఖల ఇంజనీరింగ్ అధికారులు సమన్వయంతో పనిచేసి తాగునీటికి ఇబ్బందులు లేకుండా అన్ని ముందస్తు చర్యలు సకాలంలో చేపట్టాలని సూచించారు. ఈ సమీక్షా సమావేశంలో నెల్లూరు మున్సిపల్ కమిషనర్ వికాస్ మరమ్మత్, జడ్పి సిఈవో కన్నమ నాయుడు, జిల్లా పంచాయితీ అధికారి సుస్మిత, డ్వామా పిడి వెంకట్రావు, ఇరిగేషన్, తెలుగుగంగ ప్రాజెక్టు, ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్‌ఈలు కృష్ణ మోహన్, రమణారెడ్డి, ఎస్‌కెమర్ధన్ అలీ,పబ్లిక్ హెల్త్ ఈఈ సంజయ్, పలువురు ఇంజనీరింగ్ అదికారులు పాల్గొన్నారు.

# కమిషనర్ సార్ ! బుచ్చి డివైడర్‌పైన ఉన్న కోనోకార్పస్ చెట్లు తొలగించండి





**బుచ్చి మే 20 ప్రభాతవార్త** సాధారణంగా ఎవ్వరైన మొక్కలు పర్యావరణాన్ని కాపడుకునేందుకు వేస్తాం.కాని బుచ్చిరెడ్డిపాళెం నగరపాలక పంచాయితీలోని సెంట్రల్ లైటింగ్ డివైడర్‌పైన వేసి ఉన్న కోనో కార్పస్‌చెట్లను మనదేశంలో అనేక రాష్ట్రాలలో దీనిని పూర్తి స్ధాయిలో బ్యాన్ చేసి వున్నారు. కాని మన నగర పాలక పంచాయితీలో సుమారు కిలో మీటర్ మేర వున్న డివైడర్‌పైన ఈ చెట్లు వేశా రు. అన్ని చెట్లు కార్బన్‌డయాక్సైడ్ తీసుకొని ఆక్సిన్ ఇస్తాయి.కాని ఈ చెట్లు ఆక్సిజన్ తీసుకొని కార్బన్‌డై యాక్సైడ్‌ని ఇస్తుంది.ఈ చెట్లు పర్యావరణానికే ప్రమాదకరం.క్యాన్సర్ కారకం చెట్టు దీనిని మన బుచ్చిరెడ్డిపాళెంలో ఎందుకు అందంగా పెంచుతున్నారో అర్ధం కావడం లేదని ప్రజలు విమర్శలు చేస్తున్నారు.గత సంవత్సరం క్రితం జిల్లా కలెక్టర్ బుచ్చిరెడ్డిపాళెంలోని ఈ మొక్కలన్ని చూసి వీటిని తీసి వేయండి వీటి స్దానంలో మున్సిఫాల్టీకి ఆదాయం వచ్చే విధంగా కమర్షియల్ హోర్డింగ్స్ ఏర్పాటు చేసుకోమన్నారు.కాని నగరపాలక పంచాయితీ వారు ఆదిశగా అడుగులు వేయలేదు. బుచ్చిలో డివైడర్‌పైన వున్న కోనో కార్పస్ చెట్లు తెలంగాణాలో కూడా బ్యాన్ చేసి వున్నారు.ప్రజలకు అనారోగ్యాన్ని కలిగించే ఈచెట్లను తీసి వేయాలని ప్రజలు కోరుతున్నారు.ఈవిషయంపై కమీషనర్ రమణబాబును వివరణ కోరగా తాను మాచర్ల కమిషనర్‌గా ఉన్న సమయంలో అక్కడ కూడా ఇదే మొక్కలు వుండగా తీసి వేయడం జరిగిందని చెప్పారు.ప్రస్తుతం ఎలక్షన్ హడావుడిలో ఉన్నామని చెప్పారు.జిల్లా ఉన్నతాధికాలరుల దృష్టికి తీసుకొని వెళ్లి కోను కార్పస్ మొక్కలు తీసివేస్తామని చెప్పారు.ఈ మొక్కలు బదులు కమర్షియల్ హోర్డింగ్స్ పెట్టవచ్చుకదా అని అడిగితే పరిశీలిస్తామని అన్నారు.

## జిల్లాలో పలు చోట్ల కార్డన్ సెర్చ్
### సరైన పత్రాలు లేని 40 బైకులు,ఆటో స్వాధీనం



**నెల్లూరు క్రైమ్,మే 20,ప్రభాతవార్త:** జిల్లా ఎస్పీ కె.ఆరిఫ్ హాఫీజ్ జిల్లాలోని పలు పోలీస్ స్టేషన్ల పరిధిలో ఎంపిక చేసిన ప్రాంతాల్లో పోలీస్ సిబ్బంది కార్టన్ సెర్చ్ నిర్వహించారు.శాంతి భద్రతలను పరిరక్షణ,చట్ట వ్యతిరేక కార్యకలాపాలు అణిచివేత, దొంగతనాల నివారణ,అసాంఘీక శక్తుల ఏరివేతే ముఖ్య ఉద్దేశ్యంతో ఈ సెర్చ్ నిర్వహించారు.వేదాయి పాలెం ,కావాలి 2 టౌన్,ఉదయగిరి,వినత్రం ,ఆత్మకూరు,సైదాపురం,బుచ్చి,టిపి గూడూరు,ముత్తుకూరు పోలీస్ స్టేషన్ల పరిధిలలో కార్డన్ సర్చ్ నిర్వహించారు.సంబంధిత డీఎస్పీలు, సీఐ, ఎస్సై,స్థానిక పోలీస్ సిబ్బందిలతో పాటు స్పెషల్ పార్టీ పోలీసులు తనిఖీల్లో పాల్గొన్నారు.ఈ ఆపరేషన్ లక్ష్యం పరారీలో ఉన్న నేరస్తులను గుర్తించి అదుపులోకి తీసుకోవడం,చోరీ సొత్తు,అనుమానంగా ఉన్న రికార్డులు లేని అన్నీ వస్తువు లు,వాహనాలు,అక్రమ మద్యం,అయిధాలు,పేలుడు పదారాధలు,మాదక ద్రవ్యాలు వాటివి గుర్తించి స్వాధీన పరుచుకోవడమని ఎస్పీ తెలిపారు.ఈ తనిఖీల్లో సరైన పత్రాలు లేని 40 బైకులు,1 ఆటో స్వాధీనం చేసుకున్నట్టు వెల్లడించారు.ప్రత్యేక కార్యచరణ ద్వారా జిల్లాలో హింసాత్మక చర్యలు అరికట్టుటకు ప్రణాళికల్లో భాగంగా ఇటువంటి తనిఖీలు చేపడుతున్నట్లు వెల్లడించారు.చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు ఉపేక్షించేది లేదని హెచ్చరించారు.




# సీఐ గిరిబాబు ఆధ్వర్యంలో అదనపు బలగాల కవాతు



**ఉదయగిరి, మే 20, ప్రభాతవార్త** మండల కేంద్రమైన ఉదయగిరిలోని సర్కిల్ పరిధిలో ఉదయగిరి సర్కిల్ ఇన్స్పెక్టర్ వేల్పుల గిరిబాబు ఎస్ఐ కర్నాటి ఇంద్రసేనా రెడ్డి ఆధ్వర్యంలో జిల్లా నుండి వచ్చిన అదనపు బలగాలతో కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ వి. గిరిబాబు మాట్లాడుతూ ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు జిల్లా ఎస్పి సూచనలను అనుసరిస్తూ ఉదయగిరి మండల పరిధిలోని సమస్యాత్మకమైన గ్రామాలలో ఎన్నికల అనంతరం ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు చర్యగా బందోబస్తును ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఎన్నికల ఆదేశాలు అమల్లో ఉన్నందున ప్రజలు సహకరించి శాంతి పరిరక్షణకు కట్టుబడి ఉండాలని తెలిపారు. ఉదయగిరిలోనే పలు ప్రాంతాల్లో కార్డెన్ సెర్చ్ నిర్వహించిన పోలీసులు అనుమతి లేని ధ్రువపత్రాలు లేని కొన్ని వాహనాలను గుర్తించినట్లు తెలిపారు. గ్రామాలలో ఎలాంటి అసాంఘిక కార్యక్రమాలు జరగకుండా ప్రజలు ప్రశాంతంగా జీవించడానికి పోలీసులు ఎల్లప్పుడూ సంసిద్ధంగా ఉన్నారని ఆయన తెలిపారు. ఉదయగిరిలోని ప్రభుత్వ జూనియర్ కాలేజీ నుండి ఉదయగిరి బస్టాండ్ సెంటర్ వరకు అదనపు బలగాలతో కవాతు నిర్వహించిన పోలీసులు అనంతరం ఉదయగిరి మండలంలోని కొండ కింద పల్లెల్లో ఏఎస్ఐ శ్రీనివాసులు ఆధ్వర్యంలో బలగాలు కవాతు నిర్వహించారు. అదనపు బలగాలు జూన్ ఆరవ తేదీ వరకు ఉదయగిరి సర్కిల్ పరిధిలో ఉంటూ ఎప్పటికప్పుడు సమస్య ఆత్మకమైన గ్రామాలలో పర్యటించి ప్రజలకు భరోసా కల్పిస్తారని ఆయన అన్నారు.

## నృసింహుని బ్రహ్మోత్సవాలకు ముక్కోటి దేవతలను ఆహ్వానిస్తూ ధ్వజారోహణం

### తొలిరోజు శేషవాహనంపై నృసింహునికి క్షేత్రోత్సవం



**పెంచలకోన(రాపూరు),మే20ప్రభాతవార్త** ప్రముఖ పుణ్యక్షేత్రమైన పెంచలకోనలో శ్రీ పెనుశిల లక్ష్మీనరసింహ స్వామి వారికి జరిగే బ్రహ్మోత్సో వాలకు ముక్కోటి దేవతలను ఆహ్వానిస్తూ వేదపండితులు సోమవారం పూజలు నిర్వహించి,బ్రహ్మోత్స వాలు ఎటువంటి అటంకాలు లేకుండా చూడాలంటూ గరుత్మంతుని చిత్రపటాన్ని ధ్వజస్థంభంపై ధ్వజారోహణ నిర్వహించారు. బ్రహ్మోత్స వాలలో తొలిరోజు ఉదయం 5 గంటలకు శ్రీవార్లకు,అంజనేయ స్వామికి పూలాంగి సేవ నిర్వహించారు. అనంతరం స్వామి అమ్మవార్లను తిరుచ్చిపై వుంచి తిరుచ్చి ఉత్సవం నిర్వహించారు. బ్రహ్మోత్సవాలు ఎటువంటి అటంకాలు లేకుండాచూడాలంటూ నూతన వస్త్రంపై ప్రత్యేకంగా చందనం,కుంకుమతో తయారు చేసిన గరుత్మంతుని చిత్రపటాన్ని ధ్వజస్తంభంపై ఎగురవేశారు. ఈ సందర్భంగా ధ్వజస్థంభం వద్ద ప్రసాదంగా వుంచిన కొడిముద్దల కోసం భక్తులుపోటీపడ్డారు. పిల్లలు లేని వారు,అనారోగ్య వంతులు ఈ కొడిముద్దలు స్వీకరిస్తే వారికి పిల్లలు కలుగడంతో పాటు, ఆరోగ్యం కలుగుతుందని భకుల నమ్మకం. ఉదయం 11.30కి స్వామి,అమ్మవార్ల ఉత్సవ మూర్తులకు,పసు పు,కుంకు మ,చందనం,పాలు,పేరుగు,నెయ్యి,పంచదార,తేనే,పలు రకాలైన పండ్ల రసాలు,సుగంద ద్రవ్యాలతో ప్రత్యేకంగా స్నపన తిరుమజ నం(అభిషేకం), నిర్వహించారు. సాయంత్రం స్వామి అమ్మవార్లను సహస్ర దీపాలకంరణ మండపంలోవుంచి 1008 దీపాల మద్య సహస్ర దీపాలంకరణ సేవ నిర్వహించారు. రాత్రి 9 గంటలకు స్వామి వారికి శేష వాహనసేవ భాజాభజంత్రీలు, మంగళవాయిద్యాలు,గిరిజన వాయిద్యాల నడుమ, భక్తుల గోవింద నామస్మరణలతో కోనలో క్షేత్రోత్సవం నిర్వహించారు. పెద్ద ఎత్తున భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గోని స్వామి వారిని దర్శించుకోని పూజలు నిర్వహించారు. పెద్ద ఎత్తున వచ్చిన భక్తులకు కావలసిన ఏర్పాట్లను ఆలయ ఉప కమిషనర్ జె.విజయ సాగర్ బాబు,ఎసి దబ్బుగుంట వెంకటేశ్వర్లు,ఆలయ సిబ్బంది పర్యవేక్షించగా స్వామి వారి పూజా అలంకరణ కార్యక్రమాలనుఆలయ ప్రధానార్చకులు రామయ్య స్వామి, పెంచలయ్య స్వామి, అర్చక స్వాములు శశి స్వామి, మధు స్వామి, వినోద్ స్వామి, నాగరాజ స్వామి తదితరులు వేదమంత్రాలతో శాస్రోక్తంగా నిర్వహించారు.

## అద్వైత్ చౌదరి జన్మదినానికి యాచకులకు బిర్యానీ ప్యాకెట్లు పంపిణీ



**కావలి రూరల్, మే 20 ప్రభాతవార్త :** జిల్లా తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు, సీనియర్ టిడిపి నాయకులు మన్నవ రవిచంద్ర మనుమడు తెలుగుదేశం పార్టీ నెల్లూరు పార్లమెంట్ ఎన్ఆర్ఐ కోఆర్డినేటర్ మన్నవ తేజ్‌బాబు, చాముండేశ్వరి దంపతుల కుమారుడు అమెరికా సెయింట్ లూయిస్‌లో వుంటున్న మన్నవ అద్వైత చౌదరి 8వ జన్మదినం వేడుకల సందర్భంగా కావలి ట్రంకురోడ్డులోని లక్ష్మి ఫర్నిచర్స్, హోమ్‌నీడ్స్ నందు సోమవారం యాచకులకు బిర్యానీ ప్యాకెట్లు, స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మన్నవ రవిచంద్ర మాట్లాడుతూ తన మనుమడు మన్నవ అద్వైత్ చౌదరి అమెరికాలో వుంటున్నా తన జన్మభూమిపై వున్న మమకారంతో చేతనైన సహాయం చేయాలన్న ఉద్దేశంతో సేవా కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు. అందులో భాగంగా ఆయన జన్మదినం సందర్భంగా యాచకులకు బిర్యానీ ప్యాకెట్లు, సీట్లు పంపిణీ చేశామన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ కావలి పట్టణ అధ్యక్షులు గుత్తికొండ కిషోర్‌బాబు, టిడిపి నాయకులు కావేటి చినకోటయ్య, కుందుర్తి కిరణ్‌కుమార్(చిన్ని), జెడి హైరర్స్ మల్లికార్జున, సుకుమార్, ఆలా శ్రీను, ఉప్పాల శ్రీనివాసులు, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కొండూరులో గ్రామ సభ



**మనుబోలు, మే 20, ప్రభాతవార్త :** మండలంలోని జట్లకొండూరులో సర్పంచ్ కట్టుమురి నాగమ్మ, ఉపసర్పంచ్ ఆవుల తులసిరామ్‌యాదవ్ సమక్షంలో సోమవారం గ్రామ సభ నిర్వహించారు. ఈ సమావేశంలో గ్రామంలో మంచినీటి సమస్య, వీధి దీపాల సమస్య, శానిటేషన్ వంటి సమస్యలపై చర్చించారు. గ్రామంలో అవసరమున్న పనులను చేసి ప్రజలకు అందుబాటులో ఉండాలని ఉప సర్పంచ్ తులసిరామ్ యాదవ్ తెలిపారు. ఈ పంచాయతీ గ్రామ సభలో పంచాయతీ సెక్రటరీ ఆత్మకూరు వెంకటరమణ, వార్డు మెంబరు బద్దిపూడి సురేష్, బండి వెంకటరమణయ్య, భద్రయ్య, చిముడుగుంట కళ్యాణి, చిముడుగుంట పద్మమ్మ, వైకాపా నాయకులు కట్టుమురి శ్రీనివాసులు పాల్గొన్నారు.

## వేసవి విజ్ఞాన శిబిరాలు సద్వినియోగం చేసుకోవాలి



**కోవూరు, మే 20 ప్రభాతవార్త :** ఈ వేసవిలో విద్యార్థులు బయట తిరగకుండా గ్రంథాలయాల్లో ఏర్పాటు చేసిన వేసవి విజ్ఞాన శిబిరాలను పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని గ్రంథాలయ బాండాగారి సురేంద్రరెడ్డి తెలిపారు. కోవూరులోని శాఖా గ్రంథాలయంలో సోమవారం విద్యార్థులకు వేసవి విజ్ఞాన శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయుడు పి. రంగారెడ్డి మాట్లాడుతూ ఈ గ్రంథాలయంలో మహనీయులు, స్వాతంత్ర్య సమరయోధుల చరిత్ర పుస్తకాలు ఎన్నో ఉన్నాయని, ప్రతి రోజు వచ్చి వాటిని చదివి విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలన్నారు. ఈ సందర్భంగా పిల్లల చేత డ్రాయింగ్ ప్రాక్టిస్ నిర్వహించారు.

## హంస వాహనంలో కోదండరాముడు



**కోవూరు, మే 20 ప్రభాతవార్త :** కోవూరులోని గాంధీ పార్కు సెంటర్‌లో వెలసి ఉన్న శ్రీకోదండరామ స్వామి దేవస్థానంలో వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా సోమవారం ప్రాత:కాలమునే స్వామివారికి ఆలయ ప్రధాన అర్చకులు శ్రీకాంతాచార్యుల ఆధ్వర్యంలో అభిషేక పూజలను సాంప్రదాయబద్ధంగా నిర్వహించారు. బ్రహ్మోతనసవాల్లో భాగంగా సోమవారం స్వామివారు హంస వాహనంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ కార్యక్రమానికి ఉభయకర్తలుగా కోవూరుకు చెందిన గాండ్ల సంఘం కుటుంబ సభ్యులు వ్యవహరించారు. ఈ సందర్భంగా స్వామివారు హంసవాహనంలో కోవూరు పురవీధుల్లో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ సీడీసీ చైర్మన్ జక్కంరెడ్డి కృష్ణారెడ్డి, భక్తులు ఉన్నారు.

## మా కుటుంబ సభ్యులు పోలీసులతో వేధిస్తున్నారు

## తనకేమైనా జరిగితే పోలీసులు, కుటుంబ సభ్యులు కారణం




కావలి, మే 20 ప్రభాతవార్త : ఆస్తి కోసం తన కుటుంబ సభ్యులు లేనిపోని కేసులు పెట్టి పోలీసులతో నన్ను వేధిస్తున్నారని బాధితుడు కోసూరి శ్రీనివాసులు కన్నీటిపర్యంతం రోదించారు. కావలి పట్టణ రైల్వే రోడ్డులోని జర్నలిస్ట్ క్లబ్‌లో సోమ వారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలోకావలి మండలం రామచంద్రాపురం గ్రామానికి చెందిన కోసూరు శ్రీనివాసులు పాల్గొని తాను పడుతున్న ఆవేదనను వ్యక్తం చేశారు. రెండు రోజులుగా తన ఇంటి దగ్గర పోలీసులను కాపలా పెట్టి ఇంటికి కూడా రానివ్వకుండా మానసికంగా ఇబ్బంది పెడుతున్నారన్నారు. తన తండ్రి కోసూరి శేషయ్య గత కొద్ది రోజుల క్రితం ఒంగోలు రైల్వే స్టేషన్ పరిధిలో రైలు పట్టాలపై పడి చనిపోయారని సమాచారం తెలిసిందన్నారు. ఈ విషయం తెలుసుకున్న తాను వెళ్లి చూడగా మా నాన్నే అని తెలిసిందన్నారు. రైల్వే పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు అనంతరం తన తండ్రి డెత్ సర్టిఫికేట్ ఇచ్చారన్నారు. తన కుటుంబ సభ్యులు అమ్మ బాలమ్మ, అక్క దద్దల రాజమ్మ, చెల్లెలు నాసిన సుమతి, బావలు మా నాన మీద వుండే ఆస్తి కోసం డెత్ సర్టిఫికేట్ ఇవ్వాలని వత్తిడి చేశారన్నారు. సర్టిఫికేట్ ఇవ్వకపోయే సరికి తన మీద అక్రమ కేసులు పెట్టారన్నారు. తనకు తెలియకుండా కొద్ది రోజుల క్రితం అమ్మ, అక్క వాళ్లు రెండు ఎకరాల భూమిని అమ్ముకున్నారన్నారు. ఇప్పుడు తనపై అక్రమ కేసులు పెట్టి డెత్ సర్టిఫికేట్ ఇవ్వాలని కావలి రూరల్ సర్కిల్ ఇన్స్‌పెక్టర్ శ్రీనివాసరావు గౌడ్ చేత బెదిరిస్తున్నారని కన్నీటిపర్యంతమయ్యారు. ఇది మా కుటుంబ సమస్య అని తెలిపారు. సివిల్ కేసులో రూరల్ సిఐ వేధిస్తూ డెత్ సర్టిఫికేట్ ఇవ్వకపోతే మర్డర్ కేసు పెడతానని బెదిరిస్తున్నారన్నారు. తన ఇంటి దగ్గర కూడా పోలీసులను కాపలా పెట్టారన్నారు. పోలీస్ ఉన్నతాధికారులు స్పందించి న్యాయం చేయాలని వేడుకున్నారు. లేని యెడల నాకు ఏమైనా జరిగితే తన కుటుంబ సభ్యులతో పాటు రూరల్ సిఐ కూడా కారణమవుతారని తెలిపారు. ఆయన వెంట స్నేహితులు పాల్గొన్నారు.

# జమిందారి వ్యవస్థ రద్దుకు ప్రకాశం పంతులు ఎనలేని పోరాటం



**రాపూరు,మే20ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర తోలి ముఖ్యమంత్రి స్వర్గియ ఆంధ్ర కేసరి ప్రకాశం పంతులు నాడు దేశంలో జమిందారి వ్యవస్థ విధానం రద్దుకు పోరాటం చేశారని నాయుడుపేట ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయుడు ఎస్.కె. ముస్తాఫా తెలిపారు. రాపూరులోని గ్రంధాలయంలో నిర్వహిస్తున్న వేసవి శిక్షణా తరగులలో ఆయన విధ్యార్థులకు తోలిముఖ్యమంత్రి టంగుటూరి ప్రకాశం పంతుల జీవితం గూర్తి వివరించారు. స్వరాజ పత్రిక వ్యవస్థాపకునిగా, రెవెన్యూ మంత్రిగా ఆయన జమిందారి వ్యవస్థ రద్దుకు దున్నేవాడిదే భూమి అంటూ 1928లో సైమన్ తిరిగి వెళ్లిపో అనే సిద్ధాంతోతో బ్రీటిషు వారిని గడ, గడలాడించరన్నారు. ఆయన పోరాటాలను,త్యాగాలను ప్రతి ఒక్కరు గుర్తువుంచుకోవాలని ముస్తాఫా విధ్యార్థులకు సూచించారు. గ్రంధాలయ అధికారిణి జె.ధనమ్మ, సహాయకు డు కె.వెంకటేశ్వర్లుతదితరులున్నారు.

# కోవూరులో రెచ్చిపోతున్న దొంగలు



**కోవూరు, మే 20 ప్రభాతవార్త :** కోవూరు మండలం చిన్నపడుగుపాడు గ్రామం బండారుమాన్యం ప్రాంతంలో తాళం వేసి ఉన్న రెండు ఇళ్లలో గుర్తు తెలియని దొంగలు చోరీలకు పాల్పడ్డారు. రెండు ఇళ్లల్లో విలువైన వస్తువులు లేకపోవడంతో సుమతి అనే ఇంటిలో దొరికిన 7 వేలు నగదును పట్టుకెళ్లారు. ఇంటికి తాళాలు వేసి పనుల నిమిత్తం కుటుంబ సభ్యులు బయటకు వెళ్లగా తాళం పగలకొట్టి చోరీకి పాల్పడ్డారు. విషయం తెలుసుకున్న కోవూరు ఎస్సై రంగనాథ్ గౌడ్ సంఘటనా స్థలానికి చేరుకుని నిశిత పరిశీలన చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంటికి తాళాలు వేసి బయట ప్రాంతాలకు వెళ్లేవారు సమీపంలో ఉన్న పోలీస్‌స్టేషన్‌కు సమాచారం ఇవ్వాలన్నారు. అదేవిధంగా బయటకు వెళ్లే సమయంలో విలువైన వస్తువులు కూడా ఇంటిలో ఉంచరాదన్నారు. ఏఎస్సై వెంకటేశ్వర్లు, ఉన్నారు.

## మత ప్రచారంలో పంచాయితీ కార్యదర్శి



**కలిగిరి, మే20, ప్రభాతవార్త :** గ్రామాల్లోకి వెళ్లి విదులు నిర్వహించాల్సిన పంచాయితీ కార్యదర్శి విదులను మరచి మతప్రచారంలో పాల్గొంటున్నారు. ఇది చూసిన గ్రామస్తులు ఉద్యోగం చేసేవారు ఇలాంటి పనులేంటయ్యా అంటూ ప్రశ్నిస్తున్నారు.కలిగిరి మండలంలోని ఎరుకుల రెడ్డిపాళెం పంచాయితీ కార్యదర్శి పంచాయితీలో సమస్యల్ని తీర్చాల్సి ఉంది.కానీ ప్రజలు చెప్పిన సమస్యల్ని పక్కన పెట్టి మత ప్రచాఆలలో పాల్గొంటున్నారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. సోమవారం తమ విదుల్లో బాగంగా గ్రామానికి వళ్లిన అదికారి వచ్చిన పని పక్కన పెట్టారు. గ్రామంలో మత ప్రచారకులు ప్రచారం చేస్తుండడంతో వారితోపాటు గ్రామంలో పర్యటించారు. మతప్రచారకులతోపాటు ఆయనకూడా ప్రజలకు నమస్కరిస్తూ ప్రచారం చేయడం చూసిన గ్రామస్తులు ఇదేంపనయ్యా అంటూ ప్రశ్నించడంతో అక్కడినుండి జారుకున్నారు. ఇదేవిషయం యంపిడిఓ దృష్టికి తీసుకురాగా విచారించి శాఖపరమైన చర్యలుతీసుకుంటామని యంపిడిఓ రంగసుబ్బరాయుడు తెలిపారు.

## వాయుగండ్ల లక్ష్మి మృదుల పుట్టిన రోజుకు మజ్జిగ, సాంబారు అన్నం వితరణ



**కావలి, మే 20 ప్రభాతవార్త :** కావలి పట్టణానికి చెందిన వ్యాపార వేత్త వాయుగండ్ల రమేష్, స్వర్ణలత దంపతుల కుమార్తె లక్ష్మి మృదుల పుట్టిన రోజును పురస్కరించుకుని మజ్జిగ, మంచినీరు, సాంబారు అన్నం పేదలకు వితరణ చేశారు. స్థానిక ఒంగోలు బస్టాండ్ పాదర్తి నాగరాజు షాపు వద్ద ఏర్పాటు చేసిన చలివేంద్రంలో వారు సోమవారం పాల్గొని పాదచారులకు, వాహనదారులకు, వృద్దులకు, పేదలకు మంచినీరు, మజ్జిగ, సాంబరు అన్నం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రపంచ ఆర్యవైశ్య మహాసభ కావలి మహిళా విభాగం నేతలు దుగ్గిశెట్టి హేమలత, ఇన్నమూరు శ్రీలత, వ్యాపారస్తులు చెన్నా కొండలరావు, పాదర్తి ప్రసాద్, పాదర్తి ఉదయ్, పేర్ల రాఘవరావులు పాల్గొన్నారు.

# ఈ బస్ షెల్టర్ ప్రయాణికులకు ఉపయోగపడదా



**కోవూరు, మే 20ప్రభాతవార్త :** కోవూరు నియోజకవర్గానికి మండల కేంద్రం అయిన కోవూరు బస్టాండ్ ప్రాంతంలో గతంలో కోవూరుకు చెందిన సుబ్రహ్మణ్యం జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులు లక్షలాది రూపాయలు వ్యయం చేసి ఈ ప్రాంతంలో ప్రయాణికుల సౌకర్యార్థం బస్ షెల్టర్‌ను రూపొందించారు. కొంతకాలం వరకు ప్రయాణికులకు ఉపయోగపడిన ఈ బస్ షెల్టర్ ప్రస్తుతం నిరుపయోగంగా మారింది. ఈ బస్ షెల్టర్ చెత్తా చెదారాలు, ముళ్లకంపలు, ప్లాస్టిక్ వ్యర్థాలతో నిండిపోయింది. ఇందుకు ప్రధాన కారణం ఈ బస్టాండ్ వెనుక ప్రాంతంలో ప్రభుత్వ మద్యం దుకాణం ఉండడమే. మద్యంప్రియులు ఈ బస్టాండ్‌ను మద్యం తాగే షెల్టర్‌గా ఉపయోగించుకోవడంతో కోవూరు పోలీసులు ఈ బస్ షెల్టర్‌లో ముళ్లకంపలు వేసి మద్యం తాగకుండా నిరోధించారే తప్ప ఈ బస్ షెల్టర్‌ను ప్రయాణికులకు ఉపయోగపడే విధంగా తీర్చిదిద్దడంలో విఫలమయ్యారు. ఇప్పటికైనా పంచాయతీ అధికారులు స్పందించిన ఎంతో మంచి మనస్సుతో దాత కట్టించిన ఈ బస్ షెల్టర్‌ను ప్రయాణికులకు ఉపయోగపడేలా తగు చొరవ తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# సేంద్రియ ఎరువుల వాడకం ద్వారా అధిక దిగుబడులు




**ఆదూరుపల్లి(రాపూరు),మే20ప్రభాతవార్త :** పంటలకు సేంద్రియ ఎరువులను వాడటం ద్వారా అధిక దిగుబడులు పొందవచ్చని రాపూరు మండలవ్యవసాయశాఖాధికారి సోమసుందరం తెలిపారు. సోమవారం రాపూరు మండలంలోని కంభాలపల్లి,ఆదూరుపల్లిగ్రామ రైతు భరోసా కేంద్రాలలో ఆయన పీయం ప్రణామ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన రైతులతో మాట్లాడుతూ రైతులు పూర్తిగా రసాయన ఎరువులు వాడటం ద్వారా భూమి యొక్క ఉత్పాదక శక్తి తగ్గిపోతుందన్నారు. భూమి ఊత్పాదకను,ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేయడం వలన పంటలలో పురుగులు,తెగుళ్ళు పెరిగి పంట దిగుబడులు తగ్గుతాయన్నారు. తద్వారా దీర్ఘకాలం ఈ భూములు వ్యవసాయానికి పనికి రాకుండా పోతాయన్నారు.
భూముల యొక్క బౌతిక మరియు రసాయన లక్షణాలు మొక్క పెరుగుదలకు అనుకూలంగా వుండేందుకు, అధిక దిగుబడులు సాధించేందుకు నేలకు సేంద్రియ ఎరువులను తప్పనిసరిగా జోడించి వ్యవసాయం చేయాలన్నారు. సేంద్రియ ఎరువులు పశువుల పేడ రూపంలో కాని పచ్చి రోట్ట ఎరువుల రూపంలో కాని నేలకు అందజేయాలన్నారు.

ఇందువల్ల నేలలో సేంద్రియ పదార్థం పెరిగి మొక్కలకు పోషకాలను అందజేసే సూక్షజీవులు వృద్ధి చెంది మొక్కల పెరుగుదల,ఆరోగ్యం బావుంటుందన్నారు.మండలంలోని రైతు భరోసా కేంద్రాల ద్వారా ఈ వారంలో 50 శాతం రాయితీతో జీలుగ, జనుములు,పిల్లి పెసర సరఫరా చేయడం జరుగుతుందన్నారు. నానో యూరియా,నానో డిఏపి వంటి ఖర్చు తక్కువ మరియు ఫలితం ఎక్కువ అని ద్రవ రూప ఎరువులు పంటలలో వాడటం ద్వారా అధిక దిగుబడులను సాధించవచ్చన్నారు. దీని వలన రసాయిన ఎరువుల వాడకం తగ్గించడంతో పాటు,వాటి మీద సబ్సిడీ తగ్గడం ద్వారా విలువైన విదేశి మారక ద్రవ్యాన్ని పోదుపు చేయవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో యం.సి.ఆర్.పి. ఎపిసిఎన్ఎఫ్ పద్మ, శ్రీకాంత్,వి.ఎ.ఎ గ్రామ రైతులు పాల్గోన్నారు.

## అధికారులు లేని సర్వసభ్య సమావేశం ఎందుకు




**బుచ్చి మే 20 ప్రభాతవార్త :** బుచ్చిరెడ్డిపాళెం ఎంపిడిఒ కార్యాలయంలో ఎంపిపి మన్నెపల్లి శ్రీనివాసులు అద్యక్షతన సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఎపిడిఒ రాజ్యలక్ష్మి మండల అభివృద్ధి నివేదిక చదివి వినిపించారు. అనంతరం పంచాయితీరాజ్ ఏఇ శ్రీనివాసులురెడ్డి, ఎంఇఒ దిలీప్‌కుమార్, హౌసింగ్ ఏఇ పెంచలయ్య, ట్రాన్స్‌కో జె.వి జమీలా బేగం, అంగన్‌వాడీ సూపర్‌వైజర్ శకుంతలా అభివృద్ధి కార్యక్రమాల గురించి తమ శాఖల పరిధిలో జరుగుతున్న కార్యక్రమాల గురించి వివరించారు. పెనుబల్లి ఎంపిటిసి సభ్యులు చేవూరు వినయ్‌నారాయణ మాట్లాడుతు సర్వసభ్య సమావేశానికి ఇరిగేషన్, ఆర్‌అండ్‌బి, రెవిన్యూ, వెలుగు, కీలకమైన శాఖలు రాకపోతే మేము సమస్యలు ఎవ్వరికి చెప్పుకోవాలి అని ఆయన ప్రశ్నించారు. వెంటనే స్పందించిన ఎంపిడిఒ సర్వసభ్య సమావేశానికి గైరుహాజరైన అధికారుల విషయం ఆయాశాఖల ఉన్నతాధికారుల దృష్టికి తీసుకొని వెళతామని చెప్పారు. దామరమడుగు ఎంపిటిసి సభ్యురాలు మనోరమణి మాట్లాడుతు తమ గ్రామ పరిధిలో కొన్ని బోరింగులు చెడిపోయి ఉన్నాయని వాటిని రిపేరు చేయించాలని ఆమె కోరారు. మినగల్లు సర్పంచ్ బొర్రు పూజిత మాట్లాడుతు మినగల్లు ఇసుక రీచ్‌కి ఎప్పటి వరకు టైం ఉందో తెలియదు. ఒక పక్క ప్రభుత్వం ఇసుక తరలించేందుకు వీలు లేదంటున్నా నిబంధనలకు విరుద్ధంగా మినగల్లు నుండి ఇసుక తరలిస్తున్నారని, రోడ్లన్ని పాడు చేస్తున్నారని ఆమె సభ దృష్టికి తీసుకొని వచ్చారు. రోడ్లు బాగు చేయించుకోవాలంటే పంచాయితీలో కూడా నిధులు లేవని అన్నారు. అనంతరం వినయ్‌నారాయణ మాట్లాడుతు లోఓల్టేజి సమస్య వస్తుందని తద్వారా రైతులు ఇబ్బందులు పడుతున్నారని తెలుపగా వెంటనే స్పందించిన ట్రాన్స్‌కో జె.ఇ జమీలా బేగం మాట్లాడుతు వేసవి కావడంతో లోడు ఎక్కువైందని, అందువల్ల వ్యవసాయానికి విడతలవారికిగా సరఫరా ఇవ్వాల్సి వస్తుందని అన్నారు. బుచ్చిరెడ్డిపాళెంకి 1.30 కెవి సబ్‌స్టేషన్ మంజూరు అయిందని అదిపూర్తి అయితే ఈ సమస్యలు ఉండవని అన్నారు. అలాగే పంచేడు సమీపంలో కూడా ఒక సబ్‌స్టేషన్ మంజూరు అయిందని స్థల సేకరణలో ఉన్నామని ఈ రెండు పూర్తి అయితే విద్యుత్ సమస్యలే ఉండవని అన్నారు. ఎంఇఒ దిలీప్ కుమార్ మాట్లాడుతు 12.1.సి ప్రొవిజన్ ప్రకారం ఆర్థిక వెనుకబడిన వారికి, ప్రాణాంతకమైన వ్యాధులు ఉన్న వారి పిల్లల తల్లిదండ్రులు ధరఖాస్తు చేసుకుంటే వారికి ఆ గ్రామ సమీపంలో ఉన్న కార్పోరేట్ హాస్పటల్‌లో చేర్పించడం జరుగుతుందని అన్నారు. ఇప్పటి వరకు 28 అర్హత సాధించినట్లు ఆయన తెలిపారు. అనంతరం ఎంపిడిఒ మాట్లాడుతు సెక్రటరీలందరు అలర్ట్‌గా ఉండాలని ఎక్కడ త్రాగునీటి ఎద్దడి లేకుండా చూడాలని ఆమె సూచించారు. ఈకార్యక్రమంలో పంచాయితీరాజ్ స్పెషల్ ఏఇ మల్లికార్జునరావు, అగ్రికల్చర్ ఏఇ, పంచాయితీ సెక్రటరీలు, విఆర్‌ఒలు, ఎంపిటిసిసభ్యులు, సర్పంచ్‌లు పాల్గోన్నారు.

## శిథిలావస్థకు చేరుకున్న భవనాలను తొలగించండి



**బిట్రగుంట, మే 20 ప్రభాతవార్త :** బోగోలు మండలం విశ్వనాధరావుపేట పంచాయతీలో శిథిలావస్థకు చేరుకున్న సాంఘిక సంక్షేమ శాఖ బాలికల వసతి గృహాల సముదాయాల భవనాలను తొలగించాలని ఈ ప్రాంత వాసులు జిల్లా ఉన్నతాధికారులకు విజ్ఞప్తి చేస్తున్నారు. కొన్ని సంవత్సరాల క్రిందట ఇక్కడ వున్న బాలికల సంక్షేమ వసతి గృహాన్ని అధికారులు ఎత్తివేశారు. దీంతో ఆ భవనాలన్ని శిథిలావస్థకు చేరుకుని అసాంఘిక కార్యకలాపాలకు నిలయంగా మారాయి. దీనికి తోడు మరుగు కూడా వుండటంతో విషక్రిమలకు నిలయమైపోయింది. దీనివల్ల పక్కనే వున్న బాలుర సంక్షేమ వసతి గృహాల్లోకి సర్ప సంచారం ఎక్కువుగా వుండటంతో బాలురు భయభ్రాంతులకు గురవుతున్నారు. ఇప్పటికే ఈ విషయంపై స్థానికులు మండల స్థాయి నుండి జిల్లా స్థాయి వరకు పలు దఫాలు ఫిర్యాదులు చేసినా ఎవరు పట్టించుకోవడం లేదని తీవ్ర ఆవేదన చెందుతున్నారు. దీనిపై ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు.

## వృద్ధాశ్రమ నిర్మాణానికి ప్రభుత్వం స్థలం కేటాయించాలి



**కావలి రూరల్, మే 20 ప్రభాతవార్త :** కావలి ఎల్డర్స్ క్లబ్ ఆధ్వర్యంలో వృద్ధాశ్రమ నిర్మాణానికి ప్రభుత్వం స్థలం కేటాయించి సీనియర్ సిటిజన్స్‌ను కాపాడాలని ఎల్డర్స్ క్లబ్ బాధ్యులు తెలిపారు. కావలి పట్టణం వాయునందన ప్రెస్ వీధిలోని శ్రీనివాస కళ్యాణమండపంలో సోమవారం కావలి ఎల్డర్స్ క్లబ్ నెలవారి సమావేశం జరిగింది. కావలి ఎల్డర్స్ క్లబ్ గౌరవాధ్యక్షులు దుగ్గిశెట్టి బాలయ్య, అధ్యక్షులు జెబియం నాయుడుల అధ్యక్షన జరిగిన సమావేశంలో పలు విషయాలపై చర్చించారు. అనంతరం వారు మాట్లాడారు. ప్రతి సంవత్సరం ఏప్రిల్ నెలలో 55 సంవత్సరాలు నిండిన ఎవరైనా తమ క్లబ్‌లో 500 రూపాయలు సభ్యత్వ రుసుము చెల్లించి సభ్యులుగా చేరాలన్నారు. ఒకరు మాత్రమే చేయలేని పనులను క్లబ్‌లోని సభ్యులందరూ కలిసికట్టుగా చేయవచ్చన్నారు. ప్రతి సభ్యుడు మరో ఇద్దరిని సభ్యులుగా చేర్చే బాధ్యతను స్వచ్ఛందంగా స్వీకరించి క్లబ్‌ను బలోపేతం చేయాలన్నారు. పిల్లలు ఆదరించకుండా, పోషించకుండా వున్న వృద్ధుల సమస్యలను వారి పిల్లలతో క్లబ్ సభ్యులు మాట్లాడి కౌన్సిలింగ్ ఇవ్వడం సమస్య పరిష్కారం కాకుంటే అధికారుల దృష్టికి తీసుకెళ్లడం జరుగుతుందన్నారు. పొట్టి శ్రీరాములు సెంటర్‌లో ట్రాఫిక్ ఎక్కువుగా వుంటుందని పోలీసులు ట్రాఫిక్ కంట్రోల్ చేయడంలో విఫలమైనారన్నారు. గతంలో కూడా క్లబ్ ఆధ్వర్యంలో డిఎస్పీ దృష్టికి తీసుకెళ్లామన్నారు. వాయునందన ప్రెస్ రోడ్డు నందు మంచినీటి సంప్ చుట్టు బురద, అపరిశుభ్రత వుందని దీనివల్ల ప్రజలు అనారోగ్యపాలయ్యే ప్రమాదం వుందని మున్సిపల్ అధికారులకు తెలియజేసినా స్పందించడం లేదన్నారు. రైల్వే స్టేషన్ ఫ్లాట్‌ఫామ్‌పై తాగుబోతులు చేరి అసభ్యంగా ప్రవర్తిస్తున్నారని అధికారులకు తెలియజేయడం జరిగిందన్నారు. ఈ ఎన్నికలలో ఏ ప్రభుత్వం వచ్చినా వృద్ధాశ్రమానికి విశాలమైన స్థలం మంజూరు చేయాలని కోరారు. కావలి రైల్వే స్టేషన్‌లో వృద్ధులు, వికలాంగులు, మహిళల కోసం లిఫ్ట్ సౌకర్యం కల్పించలేదన్నారు. మే 13వ తేది ఓటు హక్కు వినియోగించుకున్న క్లబ్ సభ్యులందరికి వాటర్ బాటిళ్లు బహుమతిగా ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఈ సమావేశంలో ఎల్డర్స్ క్లబ్ సెక్రటరీ నారా మాలకొండయ్యనాయుడు, సభ్యులు సి.శారద, బి.వీరాస్వామి, జాఫర్‌ఖాన్, విద్యాసాగర్, పార్వతి శంకర్, విద్యావతి, శింగయ్య, రామచంద్రయ్య, ఎన్.జాలారావు, జమున, నాగేశ్వరరావు, బి.రామమూర్తి, యం. మాలకొండారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## భూసార పరీక్షలపై రైతులు అవగాహన పెంచుకోవాలి



**కోవూరు, మే 20 ప్రభాతవార్త :** రైతులు పండించిన పంటలు భూమి నందు భూసారాన్ని పెంపొందించుకునేందుకు తగినంత సేంద్రియ ఎ రువులు అయిన పచ్చిరొట్ట ఎరువు లు ఎంతో అవసరమని కోవూరు వ్యవసాయ సహాయ సంచాలకులు సు జాత తెలిపారు. కోవూరు మండలం వేగూరు, లేగుంటపాడు గ్రామాల్లో సోమవారం పీఎంప్రణయ్ కార్యక్ర మంలో భాగంగా రెండు గ్రామాల్లో రైతులకు అవగాహన కల్పించే కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సంద ర్భంగా ఆమె మాట్లాడుతూ జీవన ఎరువులు అయిన అజోలా స్పైరి ల్లమ్, అజిటో బాక్టర్ బాగా పెంచుకుని రసాయనిక వాడకాన్ని తగ్గించాలన్నారు. ఎక్కువ మోతాదులో రసాయనిక ఎరువులు వాడడం వలన భూమిలో ఉన్న సమతుల్య పోషకాలన్నీ లభించకపోవడం వలన భూమిలో మనం పండించే పంట ఉత్పత్తుల్లో కూడా పోషకాల లోపం ఉంటుందన్నారు. మండల వ్యవసాయాధికారిణి ఇందిరావతి మాట్లాడుతూ పండించే పంటల్లో రసాయనిక పురుగుమందులు వాడడం వలన క్యాన్సర్ వంటి రోగాలు కూడా వచ్చే అవకాశం ఉందన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని రైతులు సేంద్రియ వ్యవసాయం, ప్రకృతి వ్యవసాయానికి అధిక ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ నిపుణులు ఏ. లక్ష్మమ్మ, పి. శ్రీకాంత్, వీఏఏలు సుభాషిణి, వంశీ, నాగార్జున, రైతులు ఉన్నారు.

## ఎన్టీఆర్ జన్మదిన సందర్భంగా ఆహార పొట్లాలు, పంపిణీ



**పొదలకూరు, మే 20, ప్రభాతవార్త :** పొదలకూరు మండలం తాటిపర్తి గ్రామంలో హను సేవా సమితి వృద్ధాశ్రమంలో జూనియర్ ఎన్టీఆర్ జన్మదినం సందర్భంగా వృద్ధులకు పొదలకూరు మండల ఎన్టీఆర్ అభిమానులు ఆహార పొట్లాలు పంపిణీ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ మా అభిమాన హీరో జన్మదినం రోజు వృద్ధులకు ఆహార పొట్లాలు, వాటర్ బాటిల్లు పంపిణీ చేయడం చాలా సంతోషంగా ఉందన్నారు. అదే విధంగా ఇటువంటి జన్మదిన రోజులు మరెన్నో మా హీరో జరుపుకొని ముమ్ముందు మరెన్నో మంచి మంచి సినిమాలు తీయాలని తెలిపారు.

## పెనుబల్లిలో యువకుడు ఆత్మహత్య



**బుచ్చి మే 20 ప్రభాతవార్త :** మండలంలోని పెనుబల్లి గ్రామంలో కొంగి హేమంత్ అ నే యువకుడు ఆత్మహత్య చేసుకోని మృతి చెందాడు. వరికోత మిషన్‌లో డ్రైవర్‌గా పనిచేస్తున్నహే మంత్ ఉరివేసుకొని బలవన్మరణం చెందడానికి గల కారణాలు తెలియ లేదు. తల్లిదండ్రులు తల్లడిలి పోతున్నారు.


**పంజాబ్ నేషనల్ బ్యాంక్** (భారత ప్రభుత్వ రంగ సంస్థ) ... విశ్వాశానికి మరో పేరు !

CIRCLE SASTRA CENTRE
# 27-33-40, మొదటి అంతస్తు, గూడవల్లి వారి వీధి, బీసెంట్ రోడ్ క్రాస్, గవర్నర్‌పేట, విజయవాడ-520002, ఫోన్ : 9831200669, E-Mail: cs8332@pnb.co.in

**స్థిరాస్తుల అమ్మకం కొరకు అమ్మకం ప్రకటన**

(సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూలు 9(1)తో చదువుకోవలసిన రూలు 8(6) ప్రకారం సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 క్రింద స్థిరాస్థుల అమ్మకము కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన)

ఇందుమూలముగా నోటీసు జారీచేస్తూ, యావన్మంది ప్రజానీకానికి మరియు ప్రత్యేకంగా ఋణగ్రహీత(లు) & హామీదారు(లు)కు నోటీసు జారీచేస్తూ తెలియజేయునది ఏమనగా, దిగువ సెక్యూర్డ్ క్రెడిటార్ గారికి తనఖా ఉంచిన / ఛార్జిలో ఉన్న స్థిరాస్తులను నిర్మాణాత్మకంగా / భౌతికంగా / లాంఛనాత్మకంగా బ్యాంకు అధీకృత అధికారిగారు సెక్యూర్డు క్రెడిటార్ గారు స్వాధీనత తీసుకుని వాటిని "ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ అలానే పద్ధతి, అక్కడ ఏమున్నదో అదే పద్ధతిపై" దిగువ పట్టికలో తెలిపిన తేదీలలో బ్యాంకు / సెక్యూర్డు క్రెడిటార్ గారు సదరు ఋణగ్రహీత(లు) / హామీదారు(లు) నుండి రావలసిన బకాయిలను వసూలు నిమిత్తం ఈ నోటీసు జారీచేస్తున్నారు. ప్రతి ఆస్తికి ఎదుట దిగువ పట్టికలో రిజర్వు ధర & ధరావత్తు వివరములు తెలుపబడినవి.

1) ఋణగ్రహీత పేరు/బ్యాంకుకు మొత్తం బకాయిలు: **శ్రీ బాల సుబ్రహ్మణ్యం పాదర్తి, (A/C No. 1230306007157)** డి.నెం.27-7-165, కోదండరామపురం, వెంకయ్య స్వామి గుడి, నెల్లూరు – 524002. హామీదారు : ఐతా సూర్యనారాయణ. బ్రాంచ్ ఆఫీస్ : పంజాబ్ నేషనల్ బ్యాంక్, నెల్లూరు, నెల్లూరు జిల్లా (037000), డిమాండ్ నోటీసు తేది. 23-10-2013, ఈ అమ్మకం నోటీసు జారీ చేసిన ప్రకారం తేది: 30-04-2024 నాటికి బకాయి రూ.40,93,140/- (అక్షరాల నలభై లక్షల తొంభై మూడు వేల నూట నలభై రూపాయలు మాత్రమే) + తేది.01-05-2024 నుండి తదుపరి వడ్డీ, ఛార్జీలు, వ్యయాలు, (డిమాండ్ నోటీసు తరువాత ఏవైనా చెల్లింపు ఉన్న యెడల మినహాయించబడును). లాంఛనాత్మక స్వాధీనతా తేది : 10-01-2014

బయానా చెల్లింపునకు ఆఖరు తేది : 06-06-2024, సాయంత్రం 4 గం॥ల లోపు | బిడ్ పెంపుదల మొత్తం : 1,00,000/-

ఇ -వేలం తేది మరియు సమయం : 07-06-2024 ఉ॥ 11.00 గం॥ల నుండి సా॥ 4.00 గం॥ల వరకు

| సెక్యూరిటీ / ఆస్తుల వివరాలు మరియు ఆస్తుల యజమాని / తనఖా పెట్టిన వ్యక్తి పేరు | రిజర్వు ధర | బయానా (ఇఎమ్‌డి) |
|---|---|---|
| స్టోన్‌హౌస్‌పేట నెల్లూరు వద్ద తేది.11.12.2012న రిజిస్టరు కాబడిన రిజిస్టర్డు సేల్ డీడ్ నెం.5123 & 5124 ప్రకారం శ్రీ పాదర్తి బాల సుబ్రహ్మణ్యం, తండ్రి: శ్రీనివాసులు గారి పేరున గల ఆస్తి : (షెడ్యూలు-ఎ): శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా, నెల్లూరు సబ్ రిజిస్ట్రేషన్ (ప్రస్తుతం స్టోన్‌హౌస్‌పేట సబ్ రిజిస్ట్రేషన్ వద్ద) నెల్లూరు మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో, నెల్లూరు బిట్-2, నవలకుల గార్డెన్స్, మైపాడు రోడ్డు ఉత్తరం వైపు, ప్రశాంతి నగర్, అసెస్మెంట్ నెం.1031065135 (ప్రస్తుతం మున్సిపల్ ట్యాక్స్, వార్డు నెం.28, సమీప డోర్ నెం.990, సర్వే నెం.354) లోని మొత్తం ఎ.1.10.3/4 సెంట్లు లేదా 665 అంకణముల మొత్తంలో 300.15 అంకణములు లేదా 2401.2 చ॥గ॥లు మధ్యభాగంలో గల ఆస్తి. హద్దులు : తూర్పు : అమ్మకందారులలోని మొదటి పార్టీకి చెందిన స్థలం కొంతమేర, ఇన్నమూరు వెంకట సుబ్బారావు గారికి చెందిన స్థలం కొంతమేర మరియు పచ్చిపులుసు సుజాత మరియు ఇతరులకు చెందిన స్థలం కొంతమేర, దక్షిణం : అమ్మకందారులకు చెందిన స్థలం కొంతమేర మరియు ఇతరులకు చెందిన స్థలం కొంతమేర, పడమర : రోడ్డు, ఉత్తరం : అమ్మకందారులకు చెందిన స్థలం. పైన తెలిపిన హద్దులలో విస్తీర్ణం 300.15 అంకణములు లేదా 2401.2 చ॥గ॥ల స్థలం, దీనిలో 5.14 అంకణములు లేదా 41.12 చ॥గ॥ల అవిభాజ్యపు విస్తీర్ణం గల స్థలం అన్నీ ఈజిమెంటరీ హక్కులతో విక్రయించబడుతుంది. (షెడ్యూలు-బి): పైన తెలిపిన "ఎ" షెడ్యూలు ఆస్తిలో నిర్మించిన "శ్రీ చక్ర హైట్స్" అను పేరు గల నివాస అపార్ట్‌మెంట్ బి బ్లాక్, మైపాడు రోడ్డు ఉత్తరం వైపు, నవలోక్ గార్డెన్స్, ప్రశాంతి నగర్, వార్డు నెం.28-1, 5వ అంతస్తు నందు కామన్ ఏరియాలతో సహా 1083 చ॥అ॥ల విస్తీర్ణంతో గల ఆర్‌సిసి రూఫ్డ్ అసంపూర్ణ నివాస అపార్ట్‌మెంట్ ఫ్లాట్ నెం.508. హద్దులు : తూర్పు : ఓపెన్ టు స్కై, కామన్ కారిడార్, దక్షిణం : లిఫ్ట్, కామన్ కారిడార్, పడమర : ఓపెన్ టు స్కై, ఉత్తరం : ఓపెన్ టు స్కై Latitude and Longitude 14.466528,80.010417. | రూ. 7.00 లక్షలు | రూ. 0.70 లక్షలు |

2) ఋణగ్రహీత పేరు/బ్యాంకుకు మొత్తం బకాయిలు: **శ్రీ వెంకయ్య గుత్తికొండ, (A/C No. 1230306007014)** తండ్రి : రామచంద్రయ్య, జమ్మిపాలెం, కోవూరు మండలం, నెల్లూరు జిల్లా – 524137. హామీదారు : ఐతా సూర్యనారాయణ. బ్రాంచ్ ఆఫీస్ : పంజాబ్ నేషనల్ బ్యాంక్, నెల్లూరు, నెల్లూరు జిల్లా (037000), డిమాండ్ నోటీసు తేది. 23-10-2013, ఈ అమ్మకం నోటీసు జారీ చేసిన ప్రకారం తేది: 30-04-2024 నాటికి బకాయి రూ.51,66,428/- (అక్షరాల యాభై ఒక్క లక్షల అరవై ఆరు వేల నాలుగు వందల ఇరవై ఎనిమిది రూపాయలు మాత్రమే) + తేది.01-05-2024 నుండి తదుపరి వడ్డీ, ఛార్జీలు, వ్యయాలు, (డిమాండ్ నోటీసు తరువాత ఏవైనా చెల్లింపు ఉన్న యెడల మినహాయించబడును). లాంఛనాత్మక స్వాధీనతా తేది : 10-01-2014

బయానా చెల్లింపునకు ఆఖరు తేది : 06-06-2024, సాయంత్రం 4 గం॥ల లోపు | బిడ్ పెంపుదల మొత్తం : 1,00,000/-

ఇ -వేలం తేది మరియు సమయం : 07-06-2024 ఉ॥ 11.00 గం॥ల నుండి సా॥ 4.00 గం॥ల వరకు

| సెక్యూరిటీ / ఆస్తుల వివరాలు మరియు ఆస్తుల యజమాని / తనఖా పెట్టిన వ్యక్తి పేరు | రిజర్వు ధర | బయానా (ఇఎమ్‌డి) |
|---|---|---|
| స్టోన్‌హౌస్‌పేట నెల్లూరు వద్ద తేది.30.11.2012న రిజిస్టరు కాబడిన రిజిస్టర్డు సేల్ డీడ్ నెం.5003 & 5004 ప్రకారం శ్రీ గుత్తికొండ వెంకయ్య, తండ్రి: రామచంద్రయ్య గారి పేరున గల ఆస్తి : (షెడ్యూలు-ఎ): శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా, నెల్లూరు సబ్ రిజిస్ట్రేషన్ (ప్రస్తుతం స్టోన్‌హౌస్‌పేట సబ్ రిజిస్ట్రేషన్ వద్ద) నెల్లూరు మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో, నెల్లూరు బిట్-2, నవలకుల గార్డెన్స్, మైపాడు రోడ్డు ఉత్తరం వైపు, ప్రశాంతి నగర్, అసెస్మెంట్ నెం.1031065135 (ప్రస్తుతం మున్సిపల్ ట్యాక్స్, వార్డు నెం.28, సమీప డోర్ నెం.990, సర్వే నెం.354) లోని మొత్తం ఎ.1.10.3/4 సెంట్లు లేదా 665 అంకణముల మొత్తంలో 300.15 అంకణములు లేదా 2401.2 చ॥గ॥లు మధ్యభాగంలో గల ఆస్తి. హద్దులు : తూర్పు : అమ్మకందారులలోని మొదటి పార్టీకి చెందిన స్థలం కొంతమేర, ఇన్నమూరు వెంకట సుబ్బారావు గారికి చెందిన స్థలం కొంతమేర మరియు పచ్చిపులుసు సుజాత మరియు ఇతరులకు చెందిన స్థలం కొంతమేర, దక్షిణం : అమ్మకందారులకు చెందిన స్థలం కొంతమేర మరియు ఇతరులకు చెందిన స్థలం కొంతమేర, పడమర : రోడ్డు, ఉత్తరం : అమ్మకందారులకు చెందిన స్థలం. పైన తెలిపిన హద్దులలో విస్తీర్ణం 300.15 అంకణములు లేదా 2401.2 చ॥గ॥ల స్థలం, దీనిలో 6.64 అంకణములు లేదా 53.12 చ॥గ॥ల అవిభాజ్యపు విస్తీర్ణం గల స్థలం అన్నీ ఈజిమెంటరీ హక్కులతో విక్రయించబడుతుంది. (షెడ్యూలు-బి): పైన తెలిపిన "ఎ" షెడ్యూలు ఆస్తిలో నిర్మించిన "శ్రీ చక్ర హైట్స్" అను పేరు గల నివాస అపార్ట్‌మెంట్ బి బ్లాక్, మైపాడు రోడ్డు ఉత్తరం వైపు, నవలోక్ గార్డెన్స్, ప్రశాంతి నగర్, వార్డు నెం.28-1, 3వ అంతస్తు నందు కామన్ ఏరియాలతో సహా 1400 చ॥అ॥ల విస్తీర్ణంతో గల ఆర్‌సిసి రూఫ్డ్ అసంపూర్ణ నివాస అపార్ట్‌మెంట్ ఫ్లాట్ నెం.302. హద్దులు : తూర్పు : ఓపెన్ టు స్కై కొంతమేర మరియు కామన్ కారిడార్ కొంతమేర, దక్షిణం : ఓపెన్ టు స్కై, పడమర : లిఫ్ట్, కామన్ కారిడార్, ఉత్తరం : ఓపెన్ టు స్కై Latitude and Longitude 14.466528,80.010417 | రూ. 9.50 లక్షలు | రూ. 0.95 లక్షలు |

ఇ-వేలం నియమ నిబంధనలు:
1. సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు 2002 లోని నియమ & నిబంధనలను అనుసరించి దిగువ తదుపరి తెలిపిన నిబంధనలను అనుసరించి అమ్మకం జరుపబడును.
2. ఆస్తులను 'ఎక్కడ ఎలా ఉన్నవి అక్కడ అలాగే పద్ధతి, అక్కడ ఏమున్నవో అదే పద్ధతిపై" విక్రయించబడతాయి.
3. అధీకృత అధికారి గారి వద్దగల పైన తెలిపిన షెడ్యూలులోని సెక్యూర్డు ఆస్తికి సంబంధించిన ఉత్తమ వివరముల మేరకు తెలుపబడినవి. కాని సదరు వివరములలోని తప్పులకు, తప్పుడు వివరములకు, వదిలివేయబడుటలకు అధీకృత అధికారి గారి సమాధానం తెలుపవలసిన అవసరం లేదు.
4. అమ్మకం ఇ-వేలం పోర్టల్ https://www.mstcecommerce.com ద్వారా ఆన్‌లైన్‌లో దిగువ సంతకందారు తేది.07.06.2024న ఉదయం 11.00 గం॥ల నుండి సా॥ 4.00 గం॥ల వరకు నిర్వహించబడును.
5. అమ్మకం యొక్క పూర్తి వివరములతో నియమ నిబంధనల కొరకు దయజేసి www.ibapi.in, www.tender.gov.in, www.mstcecommerce.com, https://eprocure.gov.in/epublish/app వెబ్‌సైటులు చూడవలెను.

తేది : 20-05-2024
ప్రదేశం : విజయవాడ

SARFAESI చట్టం 2002 లోని రూలు 9 (1) తో చదువుకోవలసిన రూలు 8(6) ప్రకారం చట్టబద్ధమైన అమ్మకం ప్రకటన

సం/- అధీకృత అధికారి
పంజాబ్ నేషనల్ బ్యాంక్


## నిరుపేదలకు బిర్యానీ ప్యాకెట్లు అందజేసిన హ్యాపీ సేవా సంస్థ



**కావలి రూరల్, మే 20 ప్రభాతవార్త :** హ్యాపీ సేవా సంస్థ ఆధ్వర్యంలో కావలి రూరల్ మండలం ఆముదాలదిన్నె గ్రామంలో నివసిస్తున్న నిరుపేద గిరిజనులకు సోమవారం బిర్యానీ ప్యాకెట్లు అందజేశారు. ఈ సందర్భంగా హ్యాపీ సేవా సంస్థ అధ్యక్షులు సయ్యద్ ఘనీబాషా మాట్లాడుతూ కావలి పట్టణం ఇస్లాంపేట నివా సి షేక్ బాబు జ్ఞాపకార్ధం వారి కుమారులు షేక్ జానీబాషా, షేక్ గౌస్‌బాషాల సహకారంతో నిరుపేదలకు బిర్యానీ ప్యాకెట్లు పంపిణీ చేయడం జరిగిందన్నారు. ప్రతి ఒక్కరు శుభ, అశుభ కార్యాలకు ఆడంబరాలకు వెళ్లకుండా సేవాగుణాన్ని అలవర్చుకొని చేతనైన సహాయం చేయాలని కోరారు. స్వర్గీయ షేక్ బాబు ఆత్మకు శాంతిచేకూరాలని భగవంతుని కోరడం జరిగిందన్నారు. లోక్‌అదాలత్ సభ్యులు యం.మాలకొండారెడ్డి, హ్యాపీ సేవా సంస్థ సభ్యులు షేక్ షఫి, షేక్ జమీర్, షేక్ జరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

## శిక్షణ తరగతులు ప్రారంభం



**ఉలవపాడు, మే 20, ప్రభాతవార్త :** ఉలవపాడు మండలం వీరేపల్లి ఏపీ మోడల్ స్కూల్ నందు రెండో విడత సీబీఎస్ఈ పాఠశాలల ఉపాధ్యాయుల శిక్షణా తరగతులు గణితం, భౌతిక శాస్త్రం, రసాయన శాస్త్రంకు సోమవారం ప్రారంభించబడినది. ఈ కార్యక్రమాన్ని కందుకూరు డిప్యూటీ ఈఓఎం వి.ప్రసాద్‌రావు, మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ శ్రీనివాసరావు, శ్రీదీప్, సమగ్ర శిక్ష నుండి వచ్చినటువంటి శారద టీడబ్ల్యూ ఏఎంఓ శాంతి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని పర్యవేక్షించడానికి నెల్లూరు జిల్లా విద్యాశాఖాధికారి పీవీజీ రామారావు శిక్షణా తరగతులను పరిశీలించారు. ఏపీ మోడల్ స్కూల్ నందు రెండు విడతల శిక్షణ కార్యక్రమానికి ఎవరు గైర్హాజరు అయ్యారో వారికి షోకాజ్ ఇవ్వబడతాయని తెలిపారు. శిక్షణ కార్యక్రమంలో తగిన మెరుగైన శిక్షణ పొంది విద్యార్థులకు మెరుగైన అభ్యసనం అందించాలని కోరారు. సీబీఎస్ఈ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు ఉన్నత ప్రమాణాలు కలిగిన విద్యను గ్లోబ్ స్టూడెంట్‌గా తయారు చేయాలని ఉప విద్యాశాఖాధికారి ఎంవీవీ ప్రసాద్‌రావు తెలిపారు. అనంతరం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యా కానుక సంబంధించిన రూములను పరిశీలించి తగిన సూచనలను ఇచ్చారు. తరువాత కందుకూరు మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాలుర పాఠశాలలోని విద్యా కానుక రూములను స్టాక్ పాయింట్‌ను నెల్లూరు డీఈఓ పీవీజే రామారావు పరిశీలించారు.

## గ్రంధాలయానికి ఉత్సాహంగా పాల్గొన్న విద్యార్థులు

**ఉలవపాడు, మే 20, ప్రభాతవార్త :** ఉలవపాడు శాఖా గ్రంధాలయంలో వేసవి విజ్ఞాన శిక్షణా తర గతుల్లో భాగంగా సోమ వారం విద్యార్థులతో నీతి కథలు, క్యారమ్స్ మొదలై నవి చెప్పించి అనంతరం వారిలో మేధాశక్తిని వెలికి తీసే క్రమంలో క్విజ్ పోటీ లు నిర్వహించారు. పిల్లల కు సింగరాయకొండ గ్రా మంలో ఉపాధ్యాయ వృ త్తిలో ఉన్న చిరుతోటి నరేంద్రకుమార్ స్నాక్స్ ఇప్పించి వారి ప్రేమకు పాత్రులయ్యారు. రోజు రోజుకు ఎక్కువ మంది విద్యార్థులను గ్రంధాలయానికి పంపిస్తున్న వారి తల్లిదండ్రులకు గ్రంధపాలకుడు దాసరి కోటేశ్వరరావు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమానికి మొత్తం 39 మంది విద్యార్థులు హాజరైనట్లు ఆయన తెలిపారు.



# నిద్రావస్థలో ఉన్న నీటి పారుదల శాఖ అధికారులు



**ఉలవపాడు, మే 20, ప్రభాతవార్త :** గిరిజనుల పట్ల అభిమానం లేదా ఎండు దశాబ్దాలుగా చాగొల్లు పంచాయతీలోని ఇందిరా నగర్లో గిరిజన యానాది ప్రజలకు సురక్షిత నీరు అందని గిరిజనుల పట్ల అభిమానం లేదా రెండు దశాబ్దాలుగా చాగొల్లు పంచాయతీలోని ఇందిరా నగర్లో గిరిజన యానాది ప్రజలకు సురక్షిత నీరు అందని ద్రాక్షన. ఎన్నికలు వస్తున్నాయి పోతున్నాయి ప్రజాప్రతినిధులు వస్తున్నారు, మారుతున్నారు సమస్య పరిష్కారం కను చూపు మేరలో కనిపించడం లేదన్న అమాయక గిరిజన యానాదులు ఎప్పటికైనా కనికరిస్తారా ఏ రాజకీయ పార్టీని చూసిన ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీ బలహీన వర్గాల సమస్యల పరిష్కారమే మా లక్ష్యం ముఖ్యంగా గిరిజను అభివృద్ధి అని లబ్ది పొందుతున్న ప్రస్తుత సమాజంలో అమాయక గిరిజన యానాది ప్రజలపై ఏ ఒక్కరికి అభిమానం లేదని నిరూపిస్తున్న వాస్తవ సంఘటన మండల పరిధిలోని చాగల్లు పంచాయతీలో గల గిరిజన యానాదుల తీరని సమస్యగా మారిన సురక్షిత నీటి సమస్య నిరూపిస్తుంది. పంచాయతీ పరిధిలోని ఇందిరానగర్‌లో 80 శాతం మంది గిరిజనులు నివాస ఉంటుండగా 20 శాతం ఇతర సామాజిక వర్గాల ప్రజలు నివసిస్తున్నారు. ఇపనపటికి వారికి సురక్షిత నీరు లభించకపోవడం పట్ల ప్రశ్నించలేని అమాయక గిరిజన యానాదులు పట్ల ప్రభుత్వాలకు, పాలకులకు అధికారులకు, ప్రజాప్రతినిధులకు ఎంత వివక్షత ఉందో ప్రతిభింభిస్తుంది పంచాయతీ నీరు సరఫరా చేస్తున్న ఆ నీటిలో రక్షణ ఎంత అధికారులే వివరిస్తే బాగుంటుందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. నీటితో వంటకు ఇతర అవసరాలకు ఆ నీరు వినియోగిస్తే దుష్ఫలితాలు వస్తున్నాయని గిరిజన యానాదులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కొంత మేర మాత్రమే సరఫరా అవుతుండగా మీ అధిక ప్రాంతాల్లోని కుటుంబాలకు అందుబాటులో లేవని ఆరోపణలు వస్తున్నాయి. ఈ సమస్య మీద గిరిజన యానాదులు అధికారులు ప్రజాప్రతినిధులకు విన్నవించిన ఫలితం శూన్యంగా మారిందని అభిప్రాయాలు వస్తున్నాయి. రెండు దశాబ్దాలుగా ఈ సమస్య పరిష్కారం కాక పోయినా పాలకులు వస్తున్నారు పోతున్నారు ఎన్నికలు వస్తు న్నాయి, ప్రజాప్రతినిధులు మారుతున్నారు అయినా సమస్య మారకపోవడం వెనుక ప్రశ్నించలేని గిరిజన యానాదుల అమాయకత్వాన్ని అడ్డుగా పెట్టుకొని ఎన్నికలు ఎప్పుడు వచ్చినా ఏ రాజకీయ పార్టీ అయినా ఓట్లు దండుకుంటూ సమస్య పరిష్కారం చేయకపోవడం దారుణమనే అభిప్రాయాలు వస్తున్నాయి. ఇప్ప టికైనా ఓట్ల కోసం దొంగ దండాలు పెట్టే పాలకులు ప్రజాప్రతినిధులు ఆ సమస్య పూర్తిగా పరిశీలించి పరిష్క రించాలని అభిప్రాయాలు ఏకకంఠంతో వస్తున్నాయి. గిరిజన యానాది సంఘాల నాయకులారా ప్రశ్నించండి ఆ అమాయక ప్రజల సమస్య పరిష్కరించండి అండగా ప్రజా సంఘాలు ఉంటాయి ఆలోచించండి.

## అన్ని దానాల కన్నా రక్తదానం మిన్న




**నెల్లూరు, మే 20, ప్రభాతవార్త – వైద్యం :** అన్ని దానాల కన్నా రక్తదానం మిన్న, ఒక్కరు రక్తదానం చేస్తే ముగ్గురు ప్రాణాలను కాపాడ వచ్చు అని ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ దాసరి రాజేంద్రప్రసాద్, ప్రముఖ కేంద్ర ప్రభుత్వ న్యాయ వాది, మేనేజింగ్ కమిటీ సభ్యులు దాసరి రాజేంద్ర ప్రసాద్ అన్నాడు. సోమవారం నగరంలోని మద్రాసు బస్టాండ్ సమీపంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ నెల్లూరు శాఖలో రాజేంద్రప్రసాద్ రక్తదానం చేశారు. ఇప్పటి వరకు ఆయన 49 సార్లు స్వచ్ఛందంగా రక్తగా రక్తదానం చేసి ఉన్నారు. రాజేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ రక్తదాన ఆవశ్యకత, రక్తదానం చేయడం వలన కలుగు ప్రయోజనాలను వివరిస్తూ ప్రతి ఒక్కరు సంవత్సరంలో నాలుగు సార్లు రక్తము దానం చేయవచ్చు అని కృత్రిమంగా రక్తం తయారు చేయలేమని, అత్యవసర పరిస్థితులలో ప్రాణాలు కాపాడుట కొరకు ప్రతి ఒక్కరు రెడ్ క్రాస్ బ్లడ్ సెంటర్ నందు వారి పేర్లను నమోదు చేసుకొని అత్యవసర పరిస్థితులలో రక్తదానం చేయుటకు సంసిద్ధముగా ఉండవల్సిందిగా అభ్యర్ధించారు. ఇటువంటి కార్యక్రమంలో పాల్గొని సమాజ సేవ చేస్తూ ఇతరులకు స్ఫూర్తినివ్వవల్సిందిగా విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ మేనేజింగ్ కమిటీ సభ్యులు, ప్రముఖ న్యాయవాది మలిరెడ్డి కోటారెడ్డి, కార్యదర్శి పి. మస్తానయ్య, స్టాస్టిక్ సెంటర్ సిబ్బంది పాల్గొని 49 సార్లు రక్త దానం చేసిన ప్రముఖ కేంద్ర ప్రభుత్వ న్యాయవాది రెడ్ క్రాస్ నెల్లూరు మేనేజింగ్ కమిటీ సభ్యులు అయిన దాసరి రాజేంద్ర ప్రసాద్ చేస్తున్న సేవలను కొనియాడారు. ఈ సేవలను నిరంతరం కొనసాగించాలని కోరుతూ అభినందించారు.

## 273 సీట్లు వస్తాయని చెప్పడం హాస్యాస్పదం



**నెల్లూరు, మే 20, ప్రభాతవార్త – వైద్యం :** కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షులు మల్లికార్జున కార్గే 4వ విడత పోలింగ్‌లో ఐఎన్‌డిఐఏ కూటమికి 273 సీట్లు వస్తాయని చెప్పడం హాస్యాస్పదంగా ఉందని భారతీయ జనతా పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి యశ్వంత్ సింగ్ అన్నారు. సోమవారం నగరంలోని రామ్మూర్తి నగర్‌లో ఉన్న బిజేపి జిల్లా కేంద్ర కార్యాలయంలో విలేకరుల సమావేశాన్ని యశ్వంత్ సింగ్ నిర్వహించారు. ఈ సందర్భగా ఆయన మాట్లాడుతూ భారతదేశంలో కాంగ్రెస్ పార్టీ సుమారు 70 సంవత్సరాలు పరిపాలించినా, ఎన్నికల ముందు చివరి కేబినెట్ మీటింగ్‌లో మొదటి 100 రోజుల ప్రణాళికని ముందే తయారు చేసుకోలేని పార్టీ ఏదైనా ఉందంటే అది ఒక్క కాంగ్రెస్ పార్టీయేనని ఎద్దేవా చేశారు. భారతీయ జనతా పార్టీ కేంద్ర ప్రభుత్వం ప్రధాని నరేంద్ర మోడీ చివరి కేబినెట్ మీటింగ్‌లోనే మొదటి 100 రోజుల ప్రణాళికను ముందే తయారుచేసుకున్న ఘనత కేంద్ర ప్రభుత్వం ప్రధానమంత్రి నరేంద్ర మోడీకే దక్కిందని అన్నారు. ప్రభుత్వం ఏర్పాటు అయిన వెంటనే మొదటి కేబినెట్ మీటింగ్ నుండే పథకాలు మొదలవుతాయని తెలిపారు. రాబోవు రోజుల్లో ప్రపంచంలోనే భారతదేశం ఆర్ధికంగా 3 స్థానానికి ఎదుగుతుందని యశ్వంత్ సింగ్ అన్నారు. భారతదేశంలో ఐఎన్‌డిఐఏతో కూటమి ఎన్ని రాజకీయ పార్టీలు ఏకమైన ఎన్‌డిఎ కూటమికి తిరుగులేదని అన్నారు. మల్లికార్జున కార్గ ప్రధానమంత్రి అఫిడెవిట్‌ని చదివి తరువాత మాట్లాడితే బాగుంటుందని అన్నారు. కాంగ్రెస్ పార్టీకి సంబంధించిన గతంలో పనిచేసిన ప్రధానమంత్రులు ఆస్తులు వివరాలు తెలుసుకొని మాట్లాడితే బాగుంటుందని హితవు పలికారు. దేశ ప్రజలు కాంగ్రెస్ పార్టీకి అతి త్వరలో శాశ్వతంగా చరమగీతం పాడేందుకు జూన్ 4వ తేదీ ఆఖరి రోజు అని చెప్పారు. ఈ కార్యక్రమంలో బిజేపి కిసాన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి హర్షవర్ధన్, బిజేపి కార్యాలయ ఇంచార్జి కే. ప్రసన్న, బిజేపి నాయకులు సాయి కుమార్, శ్రీనివాసులు రెడ్డి, యువ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## నిజాయితీకి నిదర్శనం టంగుటూరి



**నెల్లూరు, మే 20, ప్రభాతవార్త – వైద్యం :** నీతి నిజాయితీగా రాజకీయాలు చేసిన ఏకైక వ్యక్తి, మొట్టమొదటి ఆంధ్ర రాష్ట్ర ముఖ్యమంత్రి టంగుటూరి ప్రకాశం పంతులని తెలుగుదేశం పార్టీ మాజీ కార్పొరేటర్ ఉచ్చి భువనేశ్వరి ప్రసాద్ కొనియాడారు. సోమవారం నగరంలోని బాలాజీ నగర్‌లోని, గౌడ హాస్టల్ సెంటర్‌లో ఆంధ్ర కేసరి టంగుటూరి ప్రకాశం పంతులు 67వ వర్ధంతి సందర్భంగా, ఉచ్చి భువనేశ్వరి ప్రసాద్ ఆధ్వర్యంల ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒక రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఉండి ఆయన అవసాన దశలో, ఆయన వద్ద కనీసం వైద్యం చేసుకునేందుకు కూడా డబ్బులు లేక మరణించిన మహోన్నత వ్యక్తి ప్రకాశం పంతులు అన్నారు. నాటి నీతివంతమైన రాజకీయాలకు నేటి రాజకీయాలకు ఎంత వ్యత్యాసం ఉందో తెలుస్తోందన్నారు. నీతి నిజాయితీ మూర్తికి వచ్చిన ప్రకాశం పంతులు మళ్ళీ పుట్టి రాజకీయాలను ప్రక్షాళన చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. డబ్బే ప్రధానంగా నడుస్తున్న రాజకీయాలను ప్రక్షాళన చేసి ముందుకు నడిపించాలని ఆ బాధ్యత నేడు యువతపై ఉందన్నారు. నేటి యువత ప్రకాశం పంతులు ఆదర్శంగా తీసుకొని ప్రజాస్వామ్యాన్ని నాలుగు స్తంభాలపై నడిపించాల్సిన బాధ్యత ఉందన్నారు. భావితరాలకు టంగుటూరి ప్రకాశం పంతులు ఆదర్శప్రాయుడన్నారు. టంగుటూరి పోరాటపటమును యువత పుణికి పుచ్చుకొని దేశ రాజకీయాల్లో ఆయన ముద్రను చూపించాలన్నారు. రాజకీయాల్లో ప్రక్షాళన మొదలవ్వాలంటే, నీతి వంతమైన రాజకీయాలు జరగాలంటే మరలా టంగుటూరి ప్రకాశం పంతులు పుట్టాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో తానే మస్తాన్ పసుపులేటి మల్లికార్జున్, సుభాన్ ఆకుల హనుమంత రావు, బీవీ లక్ష్మి, పావురాల రమేష్, శీలంమల్లి, కామేశ్వర ప్రసాద్, విబి శ్రీనివాసరావు, జలదంకి రమేష్, తిరుమలేష్, పవన్, శ్రీధర్ శర్మ తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా పల్లకి సేవ

**కోవూరు, మే 20 ప్రభాతవార్త :** కోవూరులోని గాంధీ పార్కు సెంటర్‌లో వెలసి ఉన్న శ్రీ కోదండరామ



స్వామి దేవస్థానంలో బ్రహ్మోత్సవాల్లో భాగంగా స్వామివారికి ఆలయంలో శ్రీకాంతాచార్యుల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ సీడీసీ చైర్మన్ జక్కంరెడ్డి కృష్ణారెడ్డి, భక్తులు తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమానికి ఉభయకర్తలుగా దేవస్థానం వారు వ్యవహరించారు.

## కావ్య కృష్ణారెడ్డిని సత్కరించిన మర్చంట్స్ అసోసియేషన్ అధ్యక్షులు జెట్టి



**కావలి, మే 20 ప్రభాతవార్త :** ఎన్డీఎ కూటమి కావలి టిడిపి అసెంబ్లీ అభ్యర్ధి దగుమాటి వెంకట కృష్ణారెడ్డి (కావ్య కృష్ణారెడ్డి)ని కావలి ది జనరల్ మర్చంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు జెట్టి వెంకట శేషారెడ్డి దుశ్శాలువతో ఘనంగా సత్కరించారు. సోమవారం ఆయన కావ్య టిడిపి కార్యాలయానికి వెళ్లారు. ఈ ఎన్నికలలో భారీ మెజార్టీతో కావ్య కృష్ణారెడ్డి విజయం సాధిస్తున్నారని అభినందనలు తెలిపారు. కావ్య రాకతో కావలి అభివృద్ధి సాధిస్తుందని జెట్టి శేషారెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మండలాధ్యక్షులు, మాజీ గౌడ్ సంఘం డైరెక్టర్ నాయుడు రాంప్రసాద్, టిడిపి జిల్లా రైతు విభాగం ఉపాధ్యక్షుడు, టిడిపి సీనియర్ నేత బొట్లగుంట శ్రీహరినాయుడు తదితరులు పాల్గొని అభినందనలు తెలిపారు.

## జనసేన పార్టీ నుంచి అళహరి సుధాకర్‌ని సస్పెండ్ చేయాలి !




**కావలి, మే 20 ప్రభాతవార్త :** జనసేన పార్టీ అధినేత పవన్‌కళ్యాణ్ ఆదేశాలను తుంగలో తొక్కి పార్టీ సిద్ధాంతాలకు వ్యతిరేకంగా పనిచేసి పార్టీ క్యాడర్‌ను సైతం తప్పుదోవ పట్టించిన జనసేన పార్టీ కావలి నియోజకవర్గ ఇన్‌చార్జ్ అళహరి సుధాకర్‌ను వెంటనే పార్టీ నుండి సస్పెండ్ చేయాలని జనసేన పార్టీ నేతలు డిమాండ్ చేశారు. కావలి పట్టణం రైల్వే రోడ్డులోని జర్నలిస్ట్ క్లబ్‌లో సోమవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి సమ్మన వెంకట సుబ్బయ్య, పట్టణ అధ్యక్షుడు పొబ్బా సాయివితల్, పవన్‌కళ్యాణ్ ఫ్యాన్స్ నియోజకవర్గ అధ్యక్షులు ఆలా శ్రీనాథ్‌లు మాట్లాడారు. ఈ సార్వత్రిక ఎన్నికలలో ఎన్డీఎ ఉమ్మడి కూటమి కావలి టిడిపి అసెంబ్లీ అభ్యర్ధిగా పోటీ చేసిన కావ్య కృష్ణారెడ్డి గెలుపుకు అళహరి సుధాకర్ సహకరించలేదన్నారు. పార్టీ అధినేత పవన్‌కళ్యాణ్ ఆదేశాలను ధిక్కరించి ప్రవర్తించాడన్నారు. ఎన్నికల ప్రచారంలో పాల్గొనాలని పిలుపు వచ్చినా ఆ కార్యక్రమాలకు పోవాల్సిన అవసరం లేదని జనసైనికులకు సుధాకర్ చెప్పేవారన్నారు. ఇక్కడ జనసేన నేతకు టికెట్ ఇవ్వలేదని మనం చేయాల్సిన అవసరం లేదని తెలిపేవారన్నారు. తాము పవన్‌కళ్యాణ్ సిద్ధాంతాలకు అనుగుణంగా ఆయన పిలుపు మేరకు ఎన్నికలలో పోటీ చేసిన కూటమి ఉమ్మడి అభ్యర్ధి కావ్య కృష్ణారెడ్డి విజయానికి శాయశక్తులా కృషి చేసి పనిచేశామన్నారు. జనసేన పార్టీ శ్రేణులకు తెలియకుండా కృష్ణారెడ్డి దగ్గర ప్యాకేజి ఇవ్వాలని సుధాకర్ కోరారన్నారు. దానికి కావ్య నిరాకరించడంతో వైసిపి పార్టీతో లాలూచి పెట్టుకొని సిద్ధాంతాలకు తిలోదకాలు ఇచ్చాడన్నారు. నియోజకవర్గ ఇన్‌చార్జ్ బాధ్యతలు తీసుకున్న రోజు నుంచి కూడా పార్టీని సంస్థాగతంగా సుధాకర్ పటిష్టపరచలేదన్నారు. పార్టీ కార్యక్రమాలు తాము నిర్వహిస్తే అవి ఆయన చేసినట్లుగా ప్రచారం చేసుకున్నారన్నారు. కావలి గురించి ఆయనకు ఏమి తెలియదన్నారు. ఆయనకు ఇక్కడ బంధువులు కూడా లేరన్నారు. ఎవరైనా పరిచయం అయితే వారిని పార్టీ పేరుతో డబ్బులు డిమాండ్ చేసేవాడన్నారు. ఇలాంటి నాయకుడు తమకు అవసరం లేదన్నారు. ఆయన పోకడలపై పార్టీ అధిష్టానానికి, పవన్‌కళ్యాణ్‌కు తెలియజేస్తామని హెచ్చరికలు చేశారు. ఈ సమావేశంలో జనసైనికులు నాని, కృష్ణయ్య, మురళీకృష్ణ, వెంకటేశ్వర్లు, గాదంశెట్టి రవి, మహేంద్ర, నాగార్జున తదితరులు పాల్గొన్నారు.

## కేసుల పరిష్కారంలో ట్రైనీ డీఎస్పీ దిట్ట



**కోవూరు, మే 20 ప్రభాతవార్త :** కోవూరు సర్కిల్ పరిధిలో గత నాలుగు నెలలుగా ట్రైనీ డీఎస్పీగా చేసిన ఎం. హేమలత ట్రైనింగ్ శిక్షణ పూర్తయింది. ఈ మేరకు స్థానిక సర్కిల్ కార్యాలయ ప్రాంగణంలో ఆమెకు సర్కిల్ పరిధిలోని సీఐలు, ఎస్పైలు ఘనంగా సత్కరించి సన్మానం చేశారు. ఈ సందర్భంగా కోవూరు సీఐ శ్రీనివాసరావు మాట్లాడుతూ ట్రైనీ డీఎస్పీగా హేమలత ఉన్న రోజులు విధుల పట్ల అంకితభావం, కేసుల పరిష్కారంలో నిశిత పరిశీలన చేపట్టారన్నారు. ఈ ట్రైనింగ్‌లో నేర్చుకున్న అంశాలను పూర్తిగా ఆకళింపు చేసుకుని వెళ్లే స్టేషన్‌లో మరింత మంచి పేరు సంపాదించుకోవాలన్నారు. అదేవిధంగా ట్రైనీ డీఎస్పీకి విధుల పట్ల అంకితభావం ఫిర్యాదుదారులు ఇచ్చే అర్జీల పరిష్కారంలో తమదైన శైలిలో విచారించేవారన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో సెబ్ సీఐ ప్రసాద్‌రెడ్డి, కొడవలూరు , బుచ్చి సీఐలు హైమారావు, సుబ్బారావు, కోవూరు , ఇందుకూరుపేట ఎస్పైలు గంగాధర్ గౌడ్, వీరేంద్రబాబులు ప్రసంగించారు. అనంతరం ట్రైనీ డీఎస్పీ హేమలతను శాలువా, బొకేతె ఘనంగా సత్కరించి సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో సర్కిల్ పరిధిలోని హెడ్ కానిస్టేబుళ్లు, కానిస్టేబుళ్లు, హోమ్‌గార్డులు ఉన్నారు.

## ఘనంగా జూనియర్ ఎన్టీఆర్ జన్మదిన వేడుకలు



**నెల్లూరు, మే 20, ప్రభాతవార్త – వైద్యం :** నగరంలో నర్తకి సెంటర్‌లో ప్రముఖ తెలుగు సినీ నటుడు, దివంగత నేత, మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు, టిడిపి రాజ్యసభ సభ్యుడు నందమూరి హరికృష్ణ కుమారుడు, జూనియర్ ఎన్టీఆర్ పుట్టిన రోజు వేడుకలు, సోమవారం ఘనంగా జరిగాయి. ఈ వేడుకలను నెల్లూరు జిల్లా జూనియర్ ఎన్టీఆర్ ఫాన్స్ అధ్యక్షుడు చినగా వెంకటేశ్వర్లు, దినకర్ ఆధ్వర్యంలో నెల్లూరు నర్తకి సెంటర్‌లోని విగ్రహం, నవాబు పేట సెంటర్‌లోని విగ్రహం, నవాబుపేట సెంటర్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిధిగా తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకడు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి పాల్గొన్నారు. సందర్భంగా వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి పాల్గొన్నారు. సందర్భంగా వేమిరెడ్డి కేక్ కట్ చేసి, రక్తదానం శిభిరాన్ని ప్రారంభించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం జరిగింది. అనంతరం నెల్లూరు జిల్లా జూనియర్ ఎన్టీఆర్ ఫాన్స్ వేమిరెడ్డి పట్టాభిరామిరెడ్డిని శాలువాతో సత్కరించి ఛత్రపతి శివాజీ చిత్రపటాన్ని బహుకరించారు. ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ అభిమానులు అబ్దుల్, వెంకట్, అనిల్, అలీ, జాకీర్, సాయి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా ఎస్పీ ఆదేశాలతో అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో కార్డన్ సర్చ్



**కావలి, మే 20 ప్రభాతవార్త :** శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా ఎస్పీ ఆరీఫ్ హఫీస్ ఆదేశాలు మేరకు జిల్లా వ్యాప్తంగా అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో పోలీస్ కార్డన్ సర్చ్‌ను నిర్వహిస్తున్నట్లు కావలి డిఎస్పీ వెంకట రమణ తెలిపారు. సోమవారం కావలి వడ్డిపాళెంలో విస్తృత తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా డిఎస్పీ మాట్లాడారు. జూన్ 4వ తేదిన ఓట్ల లెక్కింపు జరుగుతున్న దృష్ట్యా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ కార్డన్ సర్చ్‌ను నిర్వహిస్తున్నామన్నారు. సరైన పత్రాలు లేని వాహనాలను, అనుమానస్పదంగా వున్న వ్యక్తులను, మారణాయుధాలను స్వాధీనం చేసుకోవడం జరుగుతుందన్నారు. డిఎస్పీ వెంట కావలి వన్‌టౌన్ సర్కిల్ ఇన్స్‌పెక్టర్ రాజేష్, పోలీసులు, స్పెషల్ పార్టీ పోలీసులు పాల్గొన్నారు. కావలి, ఉదయగిరి అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో పోలీస్ 30 యాక్ట్. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో జరుగుతున్న అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా కావలి, ఉదయగిరి అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో 30 పోలీస్ యాక్ట్ అమలులో వుందని కావలి డిఎస్పీ వెంకట రమణ తెలిపారు. ఎన్నికల ప్రక్రియ పూర్తయ్యేంత వరకు ఎన్నికలకు సంబంధించి ఏ ఒక్క రాజకీయ పార్టీలకు వ్యతిరేకంగా, రెచ్చగొట్టే విధంగా ఎటువంటి సమాచారం కానీ మెసేజ్‌లు కానీ సోషల్ మీడియాలో పంపకూడదని ఆయన హెచ్చరికలు చేశారు. పోలీస్ ముందస్తు అనుమతి లేకుండా ఎటువంటి సమావేశాలు నిర్వహించడం కానీ డిజె పరికరాలు, తప్పెట్లు మరేతర వాయిద్యాలు ఉపయోగించి ఊరేగింపులు నిర్వహించడం కానీ టపాసులు కాల్చడం వంటి కార్యక్రమాలు చేయకూడదని డిఎస్పీ హెచ్చరించారు. ఈ నిబంధనలకు వ్యతిరేకంగా పాల్పడితే చట్టరీత్యా చర్యలు చేపట్టడం జరుగుతుందని ఆయన హెచ్చరించారు.

## పీఎం ప్రణామ్ భూసార పరిరక్షణపై అవగాహన



**సైదాపురం, మే20, ప్రభాతవార్త :** మండల కేంద్రమైన సైదాపురంలోని రైతు భరోసా కేంద్రం సమీపంలో పీఎంప్రణామ్ భూసార పరిరక్షణపై రైతులకు మండల వ్యవసాయశాఖాధికారిణి హైమావతి సోమవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పచ్చిరొట్ట విత్తనాలను రైతులు వేయడం ద్వారా భూమిలోని కర్బన శాతం పెరిగి పంట యొక్క దిగుబడులు కూడా పెరుగుతాయని రైతులకు సూచించారు. ప్రతి రైతు తప్పనిసరిగా ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని అన్నారు. భూమిలోని స్థూల, సూక్ష్మ పోషకాలను పెంచుకోవడం ద్వారా భూమి యొక్క సారం పెరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సహాయకులు రేవతి, మస్తాన్, పుష్ప, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## పబ్బులేటిపల్లిలో త్రాగునీటి సమస్య

### ట్యాంకర్ వస్తేనే త్రాగునీరు

**సీతారామపురం మే 20 ప్రభాతవార్త :** సీతారామపురం మండలంలోని పబ్బులేటిపల్లి పంచాయితీలో గొడసిద్దాయపల్లి గ్రామం పబ్బుల టిపల్లి గ్రామంలో గ్రామస్తులు త్రాగునీటి కోసం ఇబ్బంది పడుతున్నారు. నీటి కోసం ట్యాంకర్ల వెంబ డి పరిగెత్తే పరిస్థితులు తలెత్తాయని కనీసం వసతులకు కూడా నీరు అందకపోవడంతో గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. గత కొన్ని నెలలుగా ట్యాంకర్లతో నీళ్ళు తోలుకు ంటు న్నారు. ఇప్పటికైనా సంబందిత అధికారులు నీటి సమస్యను తీర్చలాని గ్రామస్తులు విన్నవిం చుకుంటున్నారు.



## ప్రారంభమైన శ్రీ సత్యనారాయణ స్వామి వారి బ్రహ్మోత్సవాలు

**కావలి, మే 20 ప్రభాతవార్త :** కావలి రామమూర్తిపేటలో వేంచేసి వున్న శ్రీ సత్యనారాయణస్వామి వారి బ్రహ్మోత్సవాలు సోమవారం ప్రారంభమయ్యాయి. ఉదయం 8 గంటలకు స్నపన, అర్చన నిర్వహించారు. రాత్రి 7 గంటలకు అంకురార్పణ జరిగింది. ఈ కార్యక్రమాలలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని శ్రీ స్వామి వారి తీర్ధప్రసాదాలు స్వీకరించారు. ఆలయ అర్చకులు డి. శ్రీనివాసాచార్యులు శ్రీ స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా శ్రీ సత్యనారాయణ స్వామి దేవస్థానాన్ని విద్యుత్ దీపాలతో అలంకరించారు.

## పేకాట శిబిరంపై పోలీసుల దాడి



**వలేటివారిపాలెం మే 20, ప్రభాతవార్త :** మండలంలోని రోళ్లపాడులో సోమవారం జరుగుతున్న పేకాటశిబిరంపై పోలీసుల దాడిచేశారు. 11మందిజూదరులను అదుపులోకి తీసుకున్నారు. రూ.73,230ల నగదును స్వాదీనం చేసుకున్నారు. గతకొంతకాలంగాపరిసర గ్రామాల వ్యక్తులు ఈ గ్రామశివార్లులో పేకాట ఆడుతున్నారు. తద్వారా ఆయా కుటుంబాలు చిన్నాబిన్నం అవుతున్నాయి. ఈ సమాచారం అందుకున్న గుడ్లూరు సీఐ సుబ్బారావు తన సిబ్బందితో ఈ శిబిరంపై దాడిచేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో జరుగుతున్న అసాంఘికకార్యక్రమాలను గ్రామస్తులు సైతం వ్యతిరేకించాలని సూచించారు. వెంటనే తమకు తెలియచేయాలని సుబ్బారావు ప్రజలకు సూచించారు.

## శిధిలావస్థలో నెల్లూరు నగరంలోని అంబేద్కర్ సంక్షేమ భవనాలు




**నెల్లూరు టౌన్, మే20, ప్రభాతవార్త :** దశాబ్ద కాలం క్రితమే నెల్లూరు నగరంలోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సంక్షేమ భవనాలు శిధిలావస్థకు చేరుకున్నప్పటికి వీటికి శాశ్విత పరిష్కారం చేపట్టేవార కరువయ్యారనే ఆరోపణలు మెండుగా ఉన్నాయి. ఈ భవన సముదాయంలో జిల్లా ఎస్సీ కో ఆపరేటీవ్ లిమిటెడ్ కార్యాలయం, ఆర్ధిక సాక్షరత కేంద్రం, అమూల్య, పట్టణ పేదరిక నిర్మూలన కార్యాలయం, వెలుగు తదితర కార్యాలయాలు ఉం డేవి. ఈ నేపథ్యంలో కొద్దిపాటి వర్షం కురిసిన భవ నాలు కురుస్తూ ఉండటం, భారీ వర్షాలు వచ్చి నప్పు డు వర్షపు నీరు అంతా కార్యాలయ ప్రాంగణంలో చేరుకోవడంతో పాటు లోనికి కూడా ప్రవేశి స్తాయి. ఈ పరిస్థితుల్లో కార్యాలయంలోని అధికా రులు, సిబ్బంది బిక్కుబిక్కుమంటూ విధి నిర్వహణ చేసే పరిస్థితి నెలకొంది. ఒక్కొక్క కార్యాలయం సురక్షిత ప్రాంతాలకు తరలి వెళ్లడంతో ప్రస్తుతం మెప్మా కార్యాలయం ఒక్కటే ఇక్కడ ఉంది. కార్యా లయం సైతంసురక్షిత ప్రాంతానికి తరలించాల్సిన ఆవశ్యకత లేకపోలేదు. ఈ భవనాలు సురక్షితం కాదని దశాబ్దం క్రితమే భవన నిర్మాణ నిపుణులు చెప్పినట్లు విశ్వసనీయ సమా చారం. జిల్లా కేంద్రమైన నెల్లూరు నగరంలోని సుబే దారు పేట డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సంక్షేమ భవ నాలు శిధిలావస్థకు చేరుకు న్నాయి. ఈ భవనాలకు ప్రధాన రహదారి పోర్టు బండ పెచ్చులు ఊడిపోవడంతో ప్రమాదం తప్పిం ది. ఈ బండకు ఆధా రంగా ఉన్న నాలుగు ఫిల్లర్లు ధ్వంసమై ఉన్నాయి. బండ దాదాపు శిధిలమై ఇనుప కమ్మలు తుప్పు పట్టిపోయి ఒక్కసారిగా పెచ్చులు కుప్పకూ లాయి. కార్యాలయం పని దినాలు లేని సమయ ంలో పెచ్చులు ఊడటంతో ప్రమాదం తప్పింది. గతంలో ఈ సంక్షేమ భవనాల్లో పలు కార్యాల యాలు ఉండేవి. భవనాలు శిధిలావస్థకు చేరుకో వడంతో కొన్ని సురక్షిత ప్రాంతాలకు తరలివెళ్లాయి. ప్రస్తుతం ఈ భవనాల్లో పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ జిల్లా కార్యాలయం ఒక్కటే ఉంది. ఎపునపడైనా ఏ క్షణమైనా పెద్ద ప్రమా దమే పొంచి ఉంది. ప్ర మాద సంఘటన జరగక ముందే ఈ కార్యాల యాన్ని కూడా సురక్షిత భవనాల్లోకి తరలించుకోవాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉంది. పెను ప్రమాదం వాటిల్లక ముందే జిల్లా అధికారులు చొరువ తీసుకొని శిధిలమైన భవనాలను తక్షణమే తొలగించాల్సిన ఆవశ్యకత కూడా ఎంతైనా ఉంది. నిరూపయోగంగా శిధిలమై ఉన్న ప్రభుత్వ భవనాలుః గతంలో ఇక్కడ విధి నిర్వహణలో చేపట్టిన వివిధ కార్యాలయాలకు సంబంధించిన వాహనాలు మరమ్మత్తులకు నోచుకోవడంతో వాటిని రిపేర్లు చేయక మూలన పడవేయడంతో ఆ వాహనాలు తుప్పు పట్టి ఎందుకు పనికిరాని స్థితిలో ఉన్నాయి. సంబంధిత శాఖ అధికారులు ఇప్పటికైనా చొరువ తీసుకొని ఆ వాహనాలను వేలం పాటలో నిర్వహిస్తే కొంతలో కొంతైనా ప్రభుత్వ ఖజానాకు గండి పూడుతుంది. ఆ దిశగా అయినా అధికారులు చొరువ తీసుకోవాల్సిన ఆవశ్యకత ఉంది.

